
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
మంగళవారం 09, జనవరి 2024
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం






# సఫాయి బస్తీ లో అక్రమ సెల్లార్ నిర్మాణం

2 లో..

కొత్తగూడెం టౌన్ ,సూర్య (మేజర్ న్యూస్ )- భద్రాద్రి జిల్లా కేంద్రంలో కొత్తగూడెం పురపాలక పరిధిలో ని 22వ వార్డు సఫాయి బస్తీలో ఆదివారం సాయంత్రం అక్రమ సెల్లార్ నిర్మాణ పనులను చేపట్టారు .పూర్తీ వివరాలోకి వెళ్తే స్థానిక 22వ వార్డు సఫాయి బస్తి లోని ఒక ఇంటి యజమాని ఆదివారం తన పురాతన ఇంటిని పడగొట్టి దాని స్థానంలో నూతన భవనం నిర్మిస్తున్నాడు. ఈ భవన నిర్మాణానికి ఎటువంటి అనుమతి లేకుండానే పనులు ప్రారంభించారని సమాచారం . . ఆధికారుల సెలవు రోజైన ఆదివారం తనకు చెందిన సదరు 280 చ గ ల ప్లాటు చదును చేసి అక్రమంగా 10 అడుగుల లోతు తో 280 చ గ ల విస్టీర్ణంలో గుంత తవ్వకం పనులు చేస్తుండటం తో ప్రక్కనే ఉన్న ఇంటి యజమానులు తమ ఇండ్లు పునాదులు బయటకు వచ్చి పడిపోతాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు . సదురు నిర్మాణదారుడి గుత్తేదారు నిర్లక్ష్యంగా మాట్లాడుతూ అసలు తమ గోడు పట్టించుకోకుండా జె సి బి తో తవ్వకం జరుపుతున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు

2 లో..





# నయీం ఖురేషి కార్పోరేషన్ చైర్మన్‌గా నిలిచేనా....!?

- రాష్ట్ర మంత్రి పొంగులేటి ఇచ్చిన హామీ నెరవేరేనా...
- తండ్రి బాటలోనే కాంగ్రెస్‌లోనే కొనసాగుతున్న నయీం ఖురేషి
- ముస్లీంల ఐక్యతకు ఎంతగానో కృషి
- ముస్లీం మైనార్టీలకు రాజకీయ ప్రాధాన్యత దక్కేనా...

కొత్తగూడెం, సూర్య (మేజర్‌న్యూస్) - భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని కొత్తగూడెం పట్టణంలో ప్రముఖ పారిశ్రామికవేత్తగా కొనసాగుతున్న ఎం.ఎ.నయీం ఖురేషికి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఏదో ఒక కార్పోరేషన్ పదవీ దక్కనుందని కాంగ్రెస్ శ్రేణుల ద్వారా విశ్వసనీయ సమాచారం. గత 30 యేళ్ళ కాలంగా కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతూ ముస్లీం మైనార్టీలను ఏకం చేయడంలో తనకు తానే సాటిగా నిలిచారు. ఆయన తండ్రి స్వర్గీయ ఎం.ఎ.రహీంఖురేషి బాటలోనే నయీంఖురేషి కూడా కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్నారు. 2014 నుండి రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి అనుంగ శిష్యుడిగానే కొనసాగుతున్నప్పటికి ఆయనకున్న ప్రధాన ఆశయం మాత్రం కాంగ్రెస్ పార్టీని రాష్ట్రంలో అధికారంలో కొనసాగే విధంగా చూడాలన్నదే నిరంతర కృషి చేశారు. అయితే ఆయన తండ్రి రహీం ఖురేషి కాంగ్రెస్‌లోనే కొనసాగుతూ జిల్లా కేంద్రమైన కొత్తగూడెంలో పేద

3 లో..





# రేషన్ బియ్యం రీసైక్లింగ్ కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి

**-పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**
**-ప్రజాపాలన దరఖాస్తులు సకాలంలో ఆన్ లైన్ నమోదు చేయాలి- సీఎస్ శాంతి**
**- వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల**






కొత్తగూడెం కలెక్టరేట్ ,సూర్య (మేజర్ న్యూస్ ) -2022-23 వానాకాలం, యాసంగి, సీఎంఆర్ (కష్టం మిల్లింగ్ రైస్) రైస్ డెలివరీ, ప్రజాపాలన దరఖాస్తుల ఆన్ లైన్ నమోదు లక్ష్యాలను నిర్దేశిత సమయంలో పూర్తి చేసే విధంగా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తెలిపారు. సోమవారం రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ సచివాలయం నుంచి 2022-23 వానా కాలం, యాసంగి, సీఎంఆర్ రైస్ డెలివరీ, ప్రజాపాలన దరఖాస్తుల ఆన్ లైన్ నమోదు వంటి పలు అంశాల పై జిల్లా కలెక్టర్ లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల అదనపు కలెక్టర్లు డాక్టర్ రాంబాబు, మధుసూదన్ రాజు సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు.

2022-23 వానాకాలం, యాసంగి పెండింగ్ సీఎంఆర్ రైస్ డెలివరీ, రేషన్ బియ్యం రీసైక్లింగ్ కాకుండా తీసుకోవాల్సిన చర్యలు, పెండింగ్ ధాన్యం కొనుగోలు గురించి తీసుకోవాల్సిన చర్యలపై రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులకు పలు సూచనలు జారీ చేశారు. నిర్దేశిత గడువు జనవరి 31 లోగా సీఎంఆర్ రైస్ సరఫరా పూర్తయ్యేలా చూడాలని, రేషన్ బియ్యం రీసైక్లింగ్ కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని చెప్పారు. పెండింగ్ ఉన్న వానాకాలం ధాన్యం కొనుగోలును త్వరితగతిన పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు.

ప్రతి మిల్లరు వారికి కేటాయించిన మేరకు మిల్లింగ్ కెపాసిటీ ప్రకారం మిల్లింగ్ పూర్తిచేయు విధంగా చర్యలు తీసుకోవాలని చెప్పారు. మిల్లింగ్ ప్రక్రియను కలెక్టర్లు పర్యవేక్షణ చేయాలని చెప్పారు. ప్రజాపాలన దరఖాస్తులు ఆన్ లైన్ లో నమోదు చేసే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి కలెక్టర్లకు పలు సూచనలు జారీ చేశారు.

వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ పౌర సరఫరాల అదికారులతో సమావేశం నిర్వహించారు. జిల్లాలో ప్రతిరోజు నిర్దేశిత లక్ష్యం మేరకు భారత ఆహార సంస్థకు సీఎంఆర్ రైస్ సరఫరా చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. నిర్దేశించిన సమయంలోగా జిల్లాలో పెండింగ్ ఉన్న కస్టం మిల్లింగ్ రైస్ సరఫరా పూర్తవుతుందని కలెక్టర్ తెలిపారు. రేషన్ బియ్యం రీసైక్లింగ్ కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని, పౌర సరఫరాల, పోలీస్ శాఖ సమన్వయంతో పర్యవేక్షణ పెంచుతామని, పీడిఎస్ రీసైక్లింగ్ చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ప్రజాపాలన కార్యక్రమం కింద వచ్చిన మొత్తం దరఖాస్తులను నిర్దేశిత గడువులోగా ఆన్ లైన్ ప్రక్రియ పూర్తి చేస్తామని అన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి రుక్మిణి, జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ త్రినాధ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి - కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్

**-విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి : సైబర్ క్రైమ్ డీఎస్పి కృష్ణయ్య**





కొత్తగూడెం క్రైమ్ ,సూర్య (మేజర్ న్యూస్ ) - జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ఆదేశాల మేరకు కొత్తగూడెం 2 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రభుత్వ పాలటెక్నిక్ కళాశాల నందు విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహనా కార్యక్రమాన్నిసోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్ , సైబర్ క్రైమ్స్ డిఎస్పీ కృష్ణయ్య పాల్గొన్నారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాట్లాడుతూ విద్యార్థి దశలోనే విద్యార్థులకు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు.సైబర్ క్రైమ్,మానవ అక్రమ రవాణాల అంశాలపై ఏర్పాటు చేసిన ఈ సదస్సు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. సైబర్ నేరాలకు గురి కాకుండా ముందుగానే గుర్తించాలని, మొబైల్ ఫోన్ కు - ఈమెయిల్ కు వచ్చే మెసేజ్ ల పట్ల,ఏదయినా సోషల్ మీడియాకు సమాచారానికైనా స్పందించకుండా అప్రమంతంగా ఉండాలన్నారు.మొబైల్ ఫోన్లకు క్రెడిట్ కార్డ్ ల పరిమితి పెంచుతామని వచ్చే సందేశాలకు ఎవరు నమ్మి స్పందించవద్దన్నారు.వివిధ కంపెనీల నుంచి క్రెడిట్ కార్డ్ పొందేందుకు అర్హత సాధించినట్లు వచ్చే లింకులను క్లిక్ చేయవద్దని సూచించారు. క్రెడిట్ లేదా డెబిట్ కార్డులను స్వైపింగ్ చేసే సమయంలో పిన్ నెంబర్ను ఎవరికి తెలపకూడదని స్వయంగా వారే నమోదు చేసుకోవాలన్నారు.తమ క్రెడిట్/డెబిట్ కార్డులను అపరిచిత వ్యక్తులకు,సొంత వారికి సైతం ఇవ్వకూడదన్నారు.కొన్ని రకాల టార్గెట్ టాస్కులతో ఫోన్లకు చేస్తూ సైబర్ నేరగాళ్లు మెసేజ్ లను చేస్తున్నారు.నాకు అనే విషయాలను తెలుసుకునే ప్రయత్నం చేయకూడదని పేర్కొన్నారు.ముఖ్యంగా ఇన్స్టాగ్రామ్ ఖాతాలో ఫాలో అవుతూ వాటి స్క్రీన్ షాట్లను పంపి నగదు అందజేస్తామని వచ్చే పోస్టులు అవాస్తవ సందేశాలను నమ్మకూడదన్నారు.సోషల్ మీడియాలో వచ్చే ప్రతి పోస్టులపై అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. అదేవిధంగా ఆన్లైన్ పేమెంట్ సమయంలో క్యూఆర్ కోడ్లను సరైనదిగా ఉన్నాయో లేవో సరిచేసుకుని నగదు లావాదేవీలు చేసుకోవాలన్నారు.ఏదైనా సందేహాలు ఉంటే కస్టమర్ కేర్ కు సంప్రదించి నివృత్తి చేసుకోవాలని సూచించారు.వివిధ విభాగాలుగా సైబర్ మోసగాళ్ళు ప్రజలపై గురిపెట్టె అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ఆన్లైన్లో జరిగే లావాదేవీల పట్ల అప్రమత్తంగా ఉండి,సైబర్ నెరగాలకు మోసాలకు బలికావద్దన్నారు. మహిళలు,చిన్నారులు జాగ్రత్తలు పాటిస్తూ ఎలాంటి ఇబ్బందులు అవాంఛనీయ సంఘటనలు ఎదురైతే యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ చైల్డ్ లైన్ ఫిర్యాదుకు 1098,సైబర్ ఫిర్యాదుకు టోల్ ఫ్రీ నెంబర్ 1930,పోలీస్ సహాయం కోసం డయల్ 100 కు సమాచారం అందజేయాలన్నారు.అదేవిధంగా ప్రస్తుతం అధిక ప్రాచుర్యంలో ఉన్న కొరియర్ సర్వీసుల పట్ల జాగ్రత్తలు పాటించాలని అన్నారు. ఆన్లైన్లో బుక్ చేసిన వస్తువులు ఉన్నాయో లేదో చూసిన అనంతరమే నగదును కొరియర్ సర్వీస్ ఏజెంట్లకు ఇవ్వాలని, లేని పక్షంలో మోసపోయే అవకాశాలు ఎక్కువ శాతం నమోదు అవుతున్నాయని తెలిపారు.ఆన్లైన్ వ్యాపారం చేసే సమయాల్లో నగదును పెట్టుబడిగా చేస్తున్న సమయంలో జాగ్రత్తలు పాటించాలని,ఆన్లైన్ బెట్టింగ్,గ్యాంబ్లింగ్ తో పాటు కస్టమర్ కేర్ నుంచి తమకు ఫోన్ చేస్తున్నామని వివరాలు అడుగుతే ఇవ్వకూడదని డిఎస్పి సూచించారు.ఈ కార్యక్రమంలో కొత్తగూడెం 2 టౌన్ ఇన్స్పెక్టర్ రమేష్,సైబర్ క్రైమ్స్ ఇన్స్పెక్టర్ జితేందర్ , కళాశాల అధ్యాపక బృందం,విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలను సంబంధిత అధికారులు వెంటనే పరిష్కరించాలి



కొత్తగూడెం కలెక్టరేట్ ,సూర్య (మేజర్ న్యూస్ )- ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయపు సమావేశపు హాలులో అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి సమస్యల దరఖాస్తులు స్వీకరించి పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ సమస్యను పరిష్కరించాలని ధరఖాస్తులు చేసిన ఆర్జీదారులను వివరాలను అడిగి తెలుసుకుని పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అధికారులకు ఎండార్స్ చేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు డాక్టర్ రాంబాబు, మధుసూదన్ రాజు, డిఆర్డీఓ రవీంద్రనాథ్, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సఫాయి బస్తీ లో అక్రమ సెల్లార్ నిర్మాణం

.ఎంత చెప్పిన గుత్తేదారుడు వినిపించుకోకుండా పీతవ్వకాలు చేపడుతుండటంతో అక్కడ తీవ్ర ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. ఎలాంటి అనుమతులు లేకుండా సెల్లార్ నిర్మాణం చేపట్టడం .ఎవరి అనుమతులు అవసరం లేదని స్థల యజమాని పేర్కొనటం అందరినీ విస్మయానికి గురి చేసింది. ఇంత దౌర్జన్యం గా ఆదివారం నాడు తవ్వకం జరపడం ఇంటి యజమానితో మున్సిపల్అధికారులు కుమ్మక్కు అయ్యారని సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి

– సెల్లార్ నిర్మాణంపై కోత్తగూడెం మున్సిపల్ కమిషనర్ సమాధానం

సఫాయి బస్తీలో జరుపుతున్న అక్రమ సెల్లార్ తవ్వకంపై కొత్తగూడెం మున్సిపల్ కమిషనర్ ఏ విధంగా స్పందించారో చదవండి . ఆదివారం సాయంత్రం అక్రమ సెల్లార్ తవ్వకంపై కొత్తగూడెం మున్సిపల్ కమిషనర్ ను చరవాని ద్వారా సంప్రదించగా ఆయన వింతగా స్పందించడం మరింత విస్మయానికి గురిచేసింది.మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ ఈ రోజు ఆదివారం హాలిడే సమయం సాయంత్రం 7గంటలు కావస్తోంది ఇప్పుడు ఇది అంత అర్జెంటా ఇప్పుడు ఇది అవసరమా అనడం పలు విమర్శలకు తావిస్తోంది. మున్సిపల్ అధికారులు ఉదాసీనంగా వయవహరించడం వలన కొత్తగూడెం పట్టణంలో పురపాలక వ్యవస్థ అస్తవ్యస్తంగా సాగుతోందని తెలుస్తుంది . ఎక్కడ చూసిన కబ్జాదారుల అఘాయిత్యాలు పెరుగుతున్నాయని, పురపాలక అధికారులు అత్యవసర సర్వీసుల క్రిందకు వస్తారని మున్సిపల్ కమిషనర్ కు తెలియకపోవడం కడు విచిత్రంగా ఉందని పలువురు బాహా.టంగా విమర్శిస్తున్నారు.జిల్లా కలెక్టర్ పురపాలకంపై దృష్టి సారించి తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు ,సఫాయి బస్తి ప్రజలు కోరుతున్నారు.



# నయీం ఖురేషి కార్పోరేషన్ చైర్మన్‌గా నిలిచేనా....!?













బడుగు, బలహీన వర్గాల ప్రజలతో పాటు ముస్లీం మైనార్టీలకు కూడా ఒక వేదిక ఏర్పాటు చేయాలన్న ఆశయంతో ఆనాటి కేంద్ర, రాష్ట్ర మంత్రులతో చర్చించి ఉర్దుఘర్ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఆ ఉర్దుఘర్ నిర్మాణం పూర్తి అయ్యాక దానికి తొలిసారిగా అధ్యక్షుడిగా నయీం ఖురేషిని నియమించడం జరిగింది.నయీం మాత్రం పేద ప్రజలకు సేవ కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు పాఠశాలల అభివృద్ధికి కూడా ఎనలేని కృషి చేశారు. అంతేకాకుండా హిందూ ముస్లీం అనే తారతమ్యం లేకుండా ప్రార్ధన మందిరాలు, దేవాలయాల నిర్మాణాలకు తోచినంత సహాయం అందిస్తూ వచ్చారు. లయన్స్ క్లబ్ సభ్యులుగా కొనసాగుతూనే ఆ క్లబ్ రీజియన్ చైర్మన్‌గా ఎన్నిక అవ్వడంతోనే లయన్స్‌క్లబ్ నియమ నిబంధనల ప్రకారం స్వచ్ఛంద సేవ కార్యక్రమాలు నిర్వహిస్తూ శిథిలావస్తకు చేరిన పాఠశాలలను లయన్స్‌క్లబ్ నిధులచే మరమత్తులు చేయించడమే కాకుండా అదనపు గదులు నిర్మించడం, విద్యార్థులు కూర్చునేందుకు బెంజిలను ఏర్పాటు చేయించడం జరిగింది. ప్రత్యేకించి ఓల్డ్ డిపోకు సమీపంలో సుమారు రూ.70 లక్షలతో స్తలం కొనుగోలు చేయడమే కాకుండా ముస్లీం మైనార్టీ విద్యార్థులకు చదువుకునేందుకు పాఠశాల కూడా నిర్మించడం జరిగింది.

**– రాష్ట్ర మంత్రి పొంగులేటి హామీ నెరవేరేనా...**

2014 పార్లమెంట్, అసెంబ్లీకి జరిగిన ఎన్నికల్లో పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పిలుపు మేరకు అప్పటికే కాంగ్రెస్‌లో కొనసాగుతున్న నయీం ఖురేషి వైఎస్ఆర్ కాంగ్రెస్‌లో చేరి తనవంతు కర్తవ్యంగా ఎంపిగా పొంగులేటి గెలుపులో చేదోడువాదోడుగా నిలిచారు. అనంతరం పొంగులేటి వైఎస్ఆర్ సిపిని వదిలి అప్పుడే రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన టిఆర్ఎస్ పార్టీలో చేరడంతో నయీం ఖురేషి ఆయనతో ఆ పార్టీలోకి వెళ్లకుండా కాంగ్రెస్‌లోనే కొనసాగారు. ఆ తర్వాత మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావుతో పాటు కాంగ్రెస్‌లోనే కొనసాగుతూ ప్రతి ఎన్నికల్లోనే కాంగ్రెస్ అభ్యర్ధుల గెలుపు కోసం కృషి చేశారు. ఊహించని విధంగా పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీలో చేరడంతో నయీం ఖురేషి ఆయన అనుచరుడిగా కొనసాగారు.సార్వత్రిక ఎన్నికల సమయంలో రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రాష్ట్రంలో ఏదైనా కార్పోరేషన్ చైర్మన్‌గా అవకాశం కల్పిస్తానంటూ పొంగులేటి హామీనిచ్చారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడమే కాకుండా అప్పటి వరకు 54 కార్పోరేషన్లలో కొనసాగిన టిఆర్ఎస్ పార్టీ నేతలు రాజీనామా చేయడం జరిగింది. దీంతో నయీం ఖురేషి మరోసారి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న కార్పోరేషన్ చైర్మన్ పదవుల్లో ఏదో ఒక కార్పోరేషన్ చైర్మన్‌గా అవకాశం లభించవచ్చునని కాంగ్రెస్ శ్రేణులు, ముస్లీం మైనార్టీ వర్గాలు బావిస్తున్నాయి.

**– కూనంనేని గెలుపులో కీలకపాత్ర పోషించిన నయీం**

రాష్ట్రంలో ఇటివల జరిగిన సార్వత్రిక ఎన్నికల సందర్భంగా సిపిఐ కాంగ్రెస్ పొత్తులో కొత్తగూడెం నియోజకవర్గం నుండి ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు ఎమ్మెల్యేగా బరిలో నిలిచారు. కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు కూనంనేని గెలుపు కోసం నయీం ఖురేషి ముస్లీం మైనార్టీలను ఐక్యం చేయడంతో పాటు ఎంతగానో కృషి చేశారని చెప్పవచ్చు. అంతేకాకుండా కాంగ్రెస్ పార్టీ అదినాయకత్వం మ్యానిఫెస్టోలో పేర్కొన్న ఆరు గ్యారంటీ పథకాలను ముస్లీం మైనార్టీలతో పాటు ఇతర వర్గాల ప్రజలకు కూడా తెలిసే విధంగా నయీం కాంగ్రెస్ వర్గీయులతో కలిసి ఇంటింటికి తిరిగి ప్రచారం చేశారు. అలాగే భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ముస్లీం మైనార్టీల ఐక్యత కోసం పనిచేశారు. నయీం ఖురేషి తండ్రి రహీం ఖురేషి బాటలోనే కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతూ ఆ పార్టీ బలోపేతానికి కృషి చేసినాయకుల మెప్పు పొందడమే కాకుండా తండ్రికి తగ్గ తనయుడిగా పేరుపొందారు. ఆయన తండ్రి స్వర్గీయ రహీం ఖురేషి కొత్తగూడెం పట్టణ నడిబొడ్డున ఉర్దుఘర్ నిర్మాణం కోసం ఆనాటి రాష్ట్ర ముఖ్యమంత్రి కోట్ల విజయ్‌భాస్కర్‌రెడ్డి, మాజీ కేంద్ర మంత్రి రేణుకాచౌదరి, రాష్ట్రమంత్రి షబ్బీర్‌అలీతో ప్రత్యేక్షంగా సంబంధాలు కొనసాగించారు. ఆయన ఆశయం మేరకు ఉర్దుఘర్ ప్రారంబోత్సవానికి ఆనాటి ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావుతో పాటు రేణుకాచౌదరి, షబ్బీర్‌అలీలు పాల్గొనడం జరిగింది. ఆయన తండ్రికి ఉన్న రాజకీయ సంబంధాలను నయీంఖురేషి నేటికి కొనసాగించడంతో భవిష్యత్తులో ఏదైనా కార్పోరేషన్ చైర్మన్‌గా నియమితులయ్యే అవకాశం కనిపిస్తుంది. కాగా నయీంకు కార్పోరేషన్ చైర్మన్ పదవీ దక్కేందుకు స్థానిక శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి ఎస్‌కె.సాబీర్‌పాషాలు సంపూర్ణ సహకారం అందించే అవకాశాలు కూడా లేకపోలేదు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ముస్లీం మైనార్టీలకు రాజకీయ ప్రాదాన్యత దక్కేవిధంగా ఇప్పటికే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సైతం యోచిస్తున్న తరుణంలో నయీంకు రాజకీయ ప్రాధాన్యత దక్కవచ్చునని పలువురు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

## బ్రిలియంట్ విద్యార్థులకు బహుమతుల ప్రధానోత్సవం



బూర్గంపాడు, సూర్య( మేజర్ న్యూస్)–మండలంలోని సారపాక బ్రిలియంట్ నవోదయ కోచింగ్ వారి ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన జిల్లా స్థాయి నవోదయ మోడల్ పరీక్షలో పాల్గొని అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు బ్రిలియంట్ విద్యాసంస్థల చైర్మన్ బి.ఎన్.ఆర్ బహుమతులను ప్రధానం చేశారు . ప్రథమ బహుమతి కె.హితేంద్ర సాయి ,ద్వితీయ బహుమతి కె .నేత్రా నికిల్, తృతీయ బహుమతి ఎ.పృథ్వి సాయి చరణ్ రెడ్డి. అనంతరం నిన్న జరిగిన ప్రజ్ఞా పోటీలలో బ్రిలియంట్ విధ్యార్థులు పాల్గొని ద్వితీయ బహుమతులను సాధించిన సందర్భం గా బ్రిలియంట్ విద్యాసంస్థల అధినేత బి ఎన్ ఆర్ విద్యార్థులను అభినందించి మెమొంటోల ను సర్టిఫికెట్లను అందజేశారు . ఈ సందర్భంగా బిఎన్ఆర్ మాట్లాడుతూ ఇలాంటి సాంస్కృతిక పోటీలు నిర్వహించడం వలన విద్యార్థుల్లో ఉన్న నైపుణ్యాలను గుర్తించడానికి ఎంతగానో ఉపయోగపడతాయి కనుక నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు అన్ని రంగాల్లో ముందుండాలి అంటే చిన్న వయసు నుండి అన్ని పోటీ పరీక్షల్లో పాల్గొంటే పరీక్షలపై అవగాహన కలిగి ఉండవచ్చని అప్పుడే విద్యార్థుల్లో సామర్థ్యాలను పెంపొందించుకునే అవకాశం ఉంటుంది తద్వారా మీరు ఉన్నత లక్ష్యాలను చేరుకోగలరని మీ పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తేగలరని బిఎన్ ఆర్ గారు కోరారు ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల చైర్మన్ బిఎన్ ఆర్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## 2024 ఇల్లందు వాసవి క్లబ్ అధ్యక్షులుగా పుల్లూరు సతీష్ కుమార్

**రీజియన్ సెవెన్ చైర్మన్గా అర్వపల్లి రాధాకృష్ణ ఎంపిక.**



ఇల్లందు టౌన్, సూర్య( మేజర్ న్యూస్)– 2024 సంవత్సరం ఇల్లందు వాసవి క్లబ్ అధ్యక్షులుగ పుల్లూరు సతీష్ కుమార్ రీజియన్ సెవెన్ చైర్మన్గా అరవపల్లి రాధాకృష్ణ ఎంపిక అయ్యారు. వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ వి 106 ఏ క్యాబినెట్ ప్రమాణస్వీకారం శనివారం సాయంత్రం ఖమ్మం లోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలోని ఫంక్షన్ హాల్ లో ఎంతో ఘనంగా జరిగింది. అదేవిధంగా ఇల్లందు వాసవి క్లబ్ ప్రధాన కార్యదర్శిగా ఏలుగూరి మధుబాబు కోశాధికారిగా సైఫా రాజశేఖర్ ప్రమాణ స్వీకారం చేశారు.పరమేశ్వరి ఆలయంలోని ఫంక్షన్ హాల్ నందు ఎంతో ఘనంగా జరిగింది. వీరితో వి. 106 ఎ డిస్ట్రిక్ట్ గవర్నర్గు గుమ్మడవెల్లి శ్రీనివాసరావు ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ ప్రమాణ స్వీకారోత్సవంలో ఇల్లందు కు చెందిన పలువురు వాసవీయన్లు వివిధ జిల్లా పోస్టుల యందు ప్రమాణ స్వీకారం చేశారు. తాటిపల్లి సుబ్బారావు, జోన్ చైర్మన్ గా నాగమల్ల జయశంకర్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ గ వ్యామసాని జనార్ధన్ రావు,డిస్ట్రిక్ట్ క్యాబినెట్లో మరికొన్ని పోస్టుల యందు ప్రమాణ స్వీకారం చేయించబడ్డారు. ఈ కార్యక్రమంలో చంద్రు పట్ల వెంకట రోషయ్య, రాచర్ల వెంకటేశ్వర్లు, జొన్నల ఉపేంద్రనాథ్, అన్నవరపు దామోదర్, రామిడి శంకర్లు ప్రమాణస్వీకారం చేశారు., ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారిలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ చిదిరాల లింగయ్యన్ కూడా ఉన్నారు. వీరందరి ఆధ్వర్యంలో ఇల్లందు పరిసర ప్రాంతాలకు 2024 సం లో వాసవి క్లబ్ విశిష్ట సేవలు అందించాలని పలువురు కోరుకుంటూ వీరిని పలువురు అభినందించారు.

# శ్రీరాముని ఆశీస్సులు అందరిపై ఉండాలి-కాపు సీతాలక్ష్మి



**భక్తిశ్రద్ధల నడుమ మహిళలతో కలిసి అయోధ్య రామ మందిర అక్షింతలు పంపిణీ**

కొత్తగూడెం ,సూర్య (మేజర్ న్యూస్ )-శ్రీరాముని ఆశీస్సులు అందరిపై ఉండాలని, శ్రీరాముని అవునత్యాన్ని ప్రపంచానికి చాటేలా అయోధ్యలో నిర్మిస్తున్న రామ మందిరం నిలిచిపోనున్నదని కొత్తగూడెం మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి అన్నారు. అయోధ్య రామ మందిరం ఈనెల 22న ప్రారంభిస్తున్న సందర్భంగా కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని ఆరో వార్డు నందు స్థానిక మహిళలతో కలిసి భవ్య అక్షింతలను కొత్తగూడెం మున్సిపల్ చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మి ఇంటింటికి తిరుగుతూ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాపు సీతాలక్ష్మి మాట్లాడుతూ శ్రీరాముని కృపాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని, శ్రీరాముని చరిత్రను ప్రపంచవ్యాప్తంగా ప్రస్ఫుటించేలా ఈనెల 22న అయోధ్య రామ మందిరం కానున్నదని, దీనిలో భాగంగానే ప్రతి ఇంటికి అయోధ్య రామ మందిరం భవ్య అక్షింతలను అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక మహిళలు వార్డ్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## ఆన్లైన్ ప్రక్రియ కొనసాగుతున్న ప్రజా పాలన అభహస్తం దరఖాస్తులు

కొత్తగూడెం కలెక్టరేట్ ,సూర్య (మేజర్ న్యూస్ )- జిల్లాలోని 481 గ్రామపంచాయతీలు, 4 మున్సిపాలిటీల్లో నిర్వహించిన ప్రజా పాలన అభహస్తం గ్రామసభల్లో 333225 దరఖాస్తులు రాగా సోమవారం వరకు 130592 దరఖాస్తులు ఆన్లైన్ ప్రక్రియ పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ ప్రియాంక అల తెలిపారు. మిగిలిన దరఖాస్తులను నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం ఆన్లైన్ ప్రక్రియ పూర్తి చేయు విధంగా చర్యలు చేపట్టాలని నియోజకవర్గ, మండల ప్రత్యేక అధికారులను, తహసీల్దార్లను, ఎంపిడివోలను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

## మున్సిపాలిటి కార్మికుల వేతనాల కోసం సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా

ఇల్లందు టౌన్ ,సూర్య( మేజర్ న్యూస్)-మున్సిపల్ వర్కర్స్ కు మూడు నెలల వేతనాలు ఇవ్వాలని,పెంచిన వేతనాల బకాయిల ఏరియర్స్ చెల్లించాలని మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్( సిఐటియు)ఆధ్వర్యంలో సోమవారం మున్సిపల్ ఆఫీసు ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం మున్సిపల్ మేనేజర్ అంకుషావలి కి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏది రమేష్, నాయకులు అబ్దుల్ నబి, తాళ్లూరి కృష్ణ లు మాట్లాడుతూ వేతనాలు చెల్లించ కుంటే రేపటి నుండి సమ్మె చేపడుతామని వారు హెచ్చరించారు. పర్మినెంట్ ఉద్యోగులకు ప్రతీ నెలా జీతాలు చెల్లింపు చేసినట్లు మున్సిపల్ కార్మికుల చెల్లించ వలసి ఉండగా మూడు నెల్లకు చెల్లిస్తున్నారని, మున్సిపాలిటీ కి దేశ,రాష్ట్ర స్థాయిలో అవార్డులు రివార్డులు తెస్తున్న కార్మికుల పట్ల అధికారులు,పాలకులు వ్యవహరించే తీరు ఆక్షేప నేయమని అన్నారు. తక్షణం వేతనాలు ఇవ్వకుంటే రేపటి నుంచి కార్మికులు సమ్మె బాట పడతారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏజే రమేష్ అబ్దుల్ నబీ, తాళ్లూరి కృష్ణలతో పాటు, కూకట్ల శంకర్,చుక్కా రామ్ చందర్, కొల్లపురి వేణు, ఏ దాసు,దినేష్, సౌజన్య,శ్వేత,శ్రీధర్, ఈ రవి, ఎన్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.




## విద్య హక్కు చట్టం-2009 పటిష్టంగా అమలు చేయాలి

**-నిభంధనలు పాటించని మద్యం వ్యాపారస్తులపై చర్యలు తీసుకోవాలి**

**-ప్రొటోకాల్ పాటించని అధికారులపై చర్యలు తీసుకోవాలి**

**-సమస్యలపై జిల్లా కలెక్టర్ కు వినతి**

**-బీఎస్పీ జోనల్ ఇంచార్జ్ యెర్రా కామేష్**

కొత్తగూడెం కలెక్టరేట్,సూర్య (మేజర్ న్యూస్ )- ప్రభుత్వాలు మారిన వ్యవస్థలో వేల్లూనుకుపోయి ఉన్న అవినీతి,అక్రమాలను రూపుమాపలేకపోతున్నామని బీఎస్పీ పార్లమెంట్ జోనల్ ఇంచార్జ్ యెర్రా కామేష్ ఆవేదన వ్యక్తం చేశారు.గ్రీవెన్స్ డే పురస్కరించుకొని సోమవారం జిల్లా కలెక్టర్ ప్రియాంక అలకు పలు సమస్యలతో కూడిన వినతిపత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్రంలో పదేళ్లుగా విద్య ఒక వ్యాపారంలా మారిందని,పేదవాడికి విద్యను దూరం చేసే కుట్రను కార్పొరేట్ శక్తులు అవలంబిస్తూ రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ స్కూళ్లను మూసివేసే చర్యలకు గత పాలకులు శ్రీకారం చుట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు.విద్యా హక్కు చట్టం-2009ని జిల్లాలోని అన్ని ప్రైవేటు పాఠశాలల్లో పకడ్బందీగా అమలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు.ప్రతి ప్రైవేట్ పాఠశాలలో ఎస్సీ,ఎస్టీ,బీసీ,దివ్యాంగులకు ఉచితంగా 25 శాతం సీట్లను కేటాయించాలని,కానీ ఏ ఒక్క ప్రైవేట్ పాఠశాలలో ఈ చట్టాన్ని అమలు చేయడం లేదని ఆరోపించారు.తక్షణమే విద్యా హక్కు చట్టం అమలు అయ్యేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా నియోజకవర్గంలో జరుగుతున్న అధికారిక కార్యక్రమాల్లో ప్రొటోకాల్ పాటించకుండా రాజకీయ నాయకులను వేదికలపై కూర్చోబెడుతున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని,ఇలా చేయడం వల్ల అనధికార శక్తుల చేతుల్లోకి వ్యవస్థలు వెళ్లే ప్రమాదం పొంచి ఉందన్నారు.ప్రభుత్వ నిభంధనలకు విరుద్ధంగా ఎమ్మార్పీ ధరల కంటే అధికధరలకు మద్యం విక్రయిస్తున్న మద్యం వ్యాపారులపై కఠినచర్యలు తీసుకోవాలని,ఆలాంటి వారి లైసెన్సుల రద్దు చేసి,పీడి యాక్ట్ నమోదు చేయడం లాంటి కఠిన చర్యలు తీసుకోవడం ద్వారానే ఈ మాఫియాను అడ్డుకోవడం జరుగుతుందని తెలిపారు.భద్రాద్రి జిల్లా కేంద్రంగా వందల కోట్ల రూపాయల దందా కేవలం మద్యం పేరుతో జరుగుతుందని ఆరోపించారు. ఈకార్యక్రమంలో సాయి,చేనిగరపు నిరంజన్ కుమార్,అల్లకొండ శరత్,సందెల సందీప్ తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన వేముల భారతి




అశ్వారావుపేట సూర్య, (మేజర్న్యూస్)-భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీగా ఇటీవల నూతనంగా బాధ్యతలు స్వీకరించినటువంటి రోహిత్ రాజుని అశ్వారావుపేట ఎంపిటిసి వేముల భారతి మర్యాదపూర్వకంగా కలిశారు. కొత్తగూడెం ఆయన చాంబర్లో సోమవారం ఎస్పీని కలుసుకున్న భారతి, ప్రతాప్ దంపతులు ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా దిశా అధ్యక్షురాలిగా నేను కొత్తగూడెంలో పనిచేసిన తరుణంలో ఏఎస్పీగా రోహిత్ రాజు శిశు మహిళా సమస్యలపై స్పందించిన తీరు అద్భుతమని గుర్తు చేసుకున్నారు.

## పోడు నరికిన కేసులో ఆరు నెలలు జైలు శిక్ష



లక్ష్మీదేవిపల్లి ,సూర్య (మేజర్ న్యూస్ )-గట్టుమల్ల సెక్షన్ చాతకొండ రేంజ్ కిన్నెరసాని డివిజన్ లో ఆగస్టు 2013 లో పోడు నరికినందుకు ఫారెస్ట్ అధికారులు శ్రీనివాస్ రెడ్డి ఎఫ్ ఆర్ వో చాతకొండ, ఈ క్రాంతి కుమార్ ఎఫ్ ఎస్ ఓ,గట్టుమల్ల, 8 మంది పై కేసు నమోదు చేశారు. ఈ కేసుకు సంబంధించి ఈ నెల 8వ తేదీన జూనియర్ ఫస్ట్ అడిషనల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ నిందితులకు ఆరు నెలలు శిక్ష 500 జరిమానా విధించారు. ఈ కార్యక్రమంలో కల్పన కోర్టు బీట్ అధికారి, మరియు సిబ్బంది జయ కాంత్ డిఆర్ఓ,బీట్ అధికారులుజగ్గ్న రమేష్ రాజగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రి జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ను మర్యాద పూర్వకంగా కలసిన టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు

కొత్తగూడెం టౌన్ ,సూర్య ( మేజర్ న్యూస్ )- భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు నూతనంగా వచ్చిన ఎస్పీ రోహిత్ రాజు ఐపీస్ ను జిల్లా ఎస్పీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసిన టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు మొక్కను ఇచ్చి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. గతంలో ఇక్కడ జిల్లాలో ఆయన పనిచేసిన సమయంలో శాంతిభద్రతల విషయంలో అయన అనుసరించిన శైలిని జిల్లా ప్రజలు మర్చిపోలేదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ ఉపాధ్యక్షులు కరీంపాషా,రాజు,సాయి ముఖేష్ తదితరులు పాల్గొన్నారు.



# గెజిటెడ్ లెక్చరర్స్ సంఘం 475 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



కామేపల్లి సూర్య మేజర్ న్యూస్

ప్రభుత్వ జూనియర్ కళాశాల కామేపల్లి నందు కళాశాల ప్రిన్సిపల్ శ్రీ బి జె విద్యాసాగర్ చేతుల మీదుగా టీజీజెఎల్ఏ 475 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ శ్రీ బి జె విద్యాసాగర్, టీజీజెఎల్ఏ సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీ కొండ వినోద్ బాబు, సెక్రటరీ డి శ్రీనివాస రావు , మహిళా కార్యదర్శి శ్రీమతి రేవతి లక్ష్మి, జిల్లా ఈసీ మెంబర్ ఎం శ్రీనివాస్, ఉపాధ్యక్షులు ఎస్కె అక్బర్ పాషా, కలశాల సీనియర్ అద్యాపకరాలు శ్రీమతి డి రాణి, లైబ్రేరియన్ శ్రీ యం గోపాలకృష్ణ అధ్యాపకులు శ్రీ ఎం లాలయ్య, శ్రీ ఎండి రషీద్, ఎల్ రాజేశ్వరి, ఎస్.కె కౌసర్ సుల్తానా, ఆఫీస్ సిబ్బంది పీ వెంకటరత్నం, డి జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# వైరా గ్రేట్ విజన్ క్లబ్ అద్వర్యంలో ఐ హాస్పిటల్ టీషీర్ట్స్ ఆవిష్కరణ



వైరాసూర్యమేజర్ న్యూస్:-

గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షురాలు లయన్ ఉంద్రు వరలక్ష్మి అద్వర్యంలో ఈ నెల 27,28 బాంబే లో జరిగే స్వచ్ఛంద సంస్థల కాన్ఫిరెన్సు లో వైరా లో వున్న లయన్స్ ఐ హాస్పిటల్ ప్రదర్శన కోసం నూతనంగా లయన్స్ ఐ హాస్పిటల్ టీషీర్ట్స్ ను ఓపెనింగ్ చేసారు. ఈ కార్యక్రమము లో పాస్ట్ డిస్టిక్ గవర్నర్ లయన్ డాక్టర్ కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ బాంబే లో జరిగే కాన్ఫిరెన్స్ కోసం లయన్స్ ఐ హాస్పిటల్ టీషీర్ట్స్ ను ప్రారంభించాము ఈ కాన్ఫిరెన్స్ లో లయన్స్ ఐ హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ కాపా మురళీకృష్ణ ఐ హాస్పిటల్ అడ్మిన్ స్టేటర్ ఉంద్రు శ్యామ్ బాబు ఆర్సీ. లగడపాటి ప్రభాకరరావు పాల్గొంటారు అని తెలియజేసారు ఈకార్యక్రమము లో జియంటి.కోఆర్డినేటర్ ఉంద్రు శ్యామ్ బాబు ఆర్సీ.లగడపాటి ప్రభాకరరావు తోటకూర శ్రీకాంత్ గంగవరపు కిషన్ వుయ్యురు రామకృష్ణ కే. గోపి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# శత తారక ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షుడుగా

## -ఆర్.వీ.కృష్ణ యాదవ్ ఏకగ్రీవ ఎన్నిక

నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్



శత తారక ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షుడు గా ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండలం లోని బైరవునిపల్లి కి చెందిన ఆర్. వీ.కృష్ణ యాదవ్ ను ఏకగ్రీ వంగా ఎన్నుకున్నారు. సోమవారం బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా బైరవునిపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు...రాష్ట్రంలో విద్యార్థులు ఎదుర్కుంటున్న పలు సమస్యల పై క్షేత్ర స్థాయిలో ఆందోళనలు నిర్వహించేందుకు కార్యచరణ ను రూపొందించామని పేర్కొన్నారు.విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను గుర్తించే విధంగా విద్యాన్ అనే నూతన వేదిక ను ప్రవేశపెట్టినట్లు తెలిపారు.దీని ద్వారా విద్యార్థులను ప్రోత్సాహించనున్నట్లు తెలిపారు.రాష్ట్ర కమిటి తో పాటు,జిల్లా,మండల,గ్రామ స్థాయి లో కమిటీలు త్వరలోనే వేయనున్నట్లు ప్రకటించారు. అనంతరం కార్యచరణ ను ప్రకటిస్తామని అన్నారు.ఈకార్యక్రమంలో రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ వాసిరెడ్డి గోపినాథ్ పాల్గొన్నారు.

# కొనసాగుతున్న ఆపరేషన్ స్మైల్ 10

## -13 మంది బాలలను పాఠశాలలో చేర్పించిన ఖమ్మం రూరల్ టీం



ఖమ్మం,సూర్య (మేజర్ న్యూస్)

చిన్నారుల మూముల్లో చిరునవ్వులు చూచేందుకుగాను రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా వివిధ శాఖల సమన్వయంతో నిర్వహిస్తున్న ఆపరేషన్ స్మైల్ 10 ఖమ్మం రూరల్ మండలంలో విజయవంతంగా కొనసాగుతుందని రూరల్ టీం ఇన్చార్జ్ ఎస్సై ఎండి యాకూబ్ తెలిపారు.అందులో భాగంగా సోమవారం కోటి నారాయణపురం ఇటుక బట్టీల తయారీ కేంద్రాల వద్ద నిర్వహించిన హెూదాల్లో 13 మంది బడివీడు పిల్లల్ని అంగన్ వాడి వయసుగల బాలలని గుర్తించడం జరిగింది. వీరంతా ఒడిశా రాష్ట్రం నుంచి వలస కూలీలుగా వచ్చిన తమ తల్లిదండ్రుల వెంట ఉన్నారు అని తల్లిదండ్రులు పనిచేసే సమయంలో పిల్లలు అక్కడ ఏర్పాటు చేసిన తాత్కాలిక వసతి గృహాల్లో ఖాళీగా ఉంటున్నారని ఎస్ఐ యాకూబ్ తెలిపారు .వీరిని వీడియో కాల్ ద్వారా బాలల సంక్షేమ కమిటీ వారి ముందు హాజరు పరిచి వారి ఆదేశాల మేరకు సమీపంలో ఉన్న ప్రాథమిక పాఠశాలలో అంగన్వాడీ కేంద్రాల్లో చేర్పించారు. తల్లిదండ్రులకు విద్యా హక్కు చట్టం గురించి కౌన్సిలింగ్ నిర్వహించారు అనంతరం బృంద సభ్యులు స్వయంగా బాలల్ని వారి తల్లిదండ్రులని వెంటబెట్టుకుని పాఠశాలకు వెళ్లి ప్రధానోపాధ్యాయులతో మాట్లాడి వారిని పాఠశాలలో చేర్పించడం జరిగింది. వారికి ప్రభుత్వం నుంచి వచ్చే ఉచిత పథకాలు ప్రయోజనాల గురించి వివరించడం జరిగింది. పిల్లలు వారి తల్లిదండ్రులు చాలా సంతోషంగా బడికి పంపడానికి ఒప్పుకున్నారని ఎస్ఐ యాకూబ్ తెలిపారు ఈ కార్యక్రమం జనవరి నెల అంతా జరుగుతుందని బాల కార్మికులను గుర్తించి వారిని మరల చదివించి లేదా తల్లిదండ్రుల దగ్గరగా చేర్చి ప్రయోజకులను చేయడమే దీని ముఖ్య ఉద్దేశమని ఏదైనా సమాచారం ఉంటే డయల్ 100 లేదా 1098 లేదా 18001027222 కు ఫోన్ చేసి తెలపాలని ఎస్ఐ ఎండి యాకూబ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై యాకూబ్ హెడ్ కానిస్టేబుల్ రమాదేవి ఏ హెచ్ టి యు నరసింహారావు ఏ.ఐ.డి సంస్థ కోఆర్డినేటర్ శ్రీనివాస్, చైల్డ్ లైన్ సూపర్వైజర్ గురుమూర్తి సభ్యులు రాజు స్రవంతి పీసీలు శ్రీనివాసరావు సతీష్, చిన్నా, పాల్గొన్నారు.

# ప్రభుత్వ కళాశాల విద్యార్థులకు ఎంసెట్ మెటీరియల్ వితరణ

సింగరేణి సూర్య మేజర్ న్యూస్



సింగరేణి(కారేపల్లి డిసెంబర్ 8)ఉసిరికాయలపల్లి కోటమైసమ్మ తల్లి ఆలయ చ్కెర్మన్,ప్రముఖ వైద్యులు,డాక్టర్ పర్సా పట్టాభి రామారావు%--% డాక్టర్ పర్సా విజయలక్ష్మి దంపతులు కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు ఎంసెట్ మెటీరియల్‌ను వితరణ చేశారు.సోమవారం కారేపల్లి ఎస్సై పుష్పాల రామారావుతో కలిసి వీరు కళాశాలను సందర్శించారు.విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.వారికి కావల్సిన రూ.25వేల విలువైన పుస్తకాలను ఎస్సై పుష్పాల రామారావు చేతుల మీదిగా అందజేశారు.ఈసందర్భంగా ప్రిన్సిపాల్ మీటకోటి సింహాచలం మాట్లాడుతూ జూనియర్ కళాశాల విద్యార్థులను ప్రోత్సహించటానికి ప్రతి సంవత్సరం డాక్టర్ పర్సా పట్టాభిరామారావు దంపతులు అనేకి విధాలుగా ఆర్థిక సాయం అందిస్తున్నారన్నారు.వారికి కృతజ్ఞతలు తెలిపారు.ఈకార్యక్రమంలో ల్కెబ్రరియన్ మోహన్,అధ్యాపకులు జయప్రకాశ్,మల్లిక,దుర్గాప్రసాద్, వనిత, ప్రార్ధసారధి,రమ, లక్ష్మి నారాయణ, యాకయ్య, రాంబాబు,ఖాసీం, బాబురావు,కవిత కృష్ణవేణి, పాషా, సుధీర్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ కమిటి పాలకవర్గంను రద్దు చేయాలి

నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్



స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటి పాలకవర్గం ను వెంటనే రద్దు చేయాలని నేలకొండపల్లి సోసైటీ డైరెక్టర్,మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు మైశా శంకర్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...బీఆర్ఎస్ ప్రభుత్వం లో ఏర్పాటు చేసిన నామినేటేడ్ పోస్టులను ప్రభుత్వం రద్దు చేసిందని అన్నారు.కానీ మార్కెట్ కమిటి పాలకవర్గం ను కూడ వెంటనే రద్దు చేయాలని కోరారు. ప్రభుత్వాలు మారినప్పుడు వెంటనే నైతిక బాధ్యత వహించి పాలకవర్గం రాజీనామా చేసే సాంప్రాదాయం ఉందని అన్నారు.కానీ నేటి పాలకవర్గం కు అవేమీ పట్టటం లేదని అన్నారు.నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి ని రద్దు చేయాలని కోరుతూ వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు.రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ని కలిసి కోరనున్నట్లు పేర్కొన్నారు.

# బదిలీపై వెళుతున్న" ప్రధానోపాధ్యాయునికి" వీడ్కోలు పలికిన

## -వైరా మున్సిపల్ చైర్ పర్సన్ సూతకాని జైపాల్



వైరాసూర్యమేజర్ న్యూస్:

తన హయాంలో ఐదు సంవత్సరాల రెండు నెలల కాలంలో ఉన్నత పాఠశాలను చాలా చక్కగా తీర్చిదిద్ది, పాఠశాలకు అనేక సౌకర్యాలు కల్పించి, పాఠశాలను జిల్లాలో మంచి స్థానంలో నిలబెట్టిన వైరా ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రంగారెడ్డి. పదోన్నతి పై బనిగళ్లపాడు ఉన్నత పాఠశాలకు ప్రధానోపాధ్యాయినిగా వెళ్లిన సందర్భంగా సోమవారము వైరా మున్సిపాలిటీలో చైర్మన్ చేతుల మీదగా శాలువా కప్పి సత్కరించారు. రంగారెడ్డి మరెన్నో ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షిస్తూ వారి కుటుంబం సంతోషంతో, ఆరోగ్యంతో ఉంటూ వెళ్లిన పాఠశాలలో కూడా చక్కని పనితీరుతో గ్రామస్తుల, తల్లిదండ్రుల మనసులను గెలుచుకుంటారని ఆశిసున్నానని పేర్కొన్నారు. ఏ ప్రభుత్వ ఉద్యోగి అయినా ప్రజా ప్రతినిధులతో, ఊరి ప్రజలతో తత్సంబంధాలు కలిగి ఉన్నప్పుడే పరిపాలనా దీక్షిత కలవాడని అంటామని, ఇటువంటి లక్షణాలు రంగారెడ్డి లో పుష్కలంగా ఉన్నాయని, వీరిని చూసి ఇతరులను నేర్చుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొడ్డా వరప్రసాదరావు, పాఠశాల ఉపాధ్యాయులు షఫీ ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మామునూరు పేట చెరువును పరిశీలించిన టూరిజం అధికారులు



ఎర్రుపాలెం సూర్య మేజర్ న్యూస్:-

తెలంగాణ డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క ఆదేశాల మేరకు సోమవారం మామునూరు పేట చెరువును జిల్లా టూరిజం అధికారులు సుమన్ ఆధ్వర్యంలో మామునూరు పేట చెరువును పరిశీలించారు. ఈ సందర్భంగా పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుటకు పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. వారి వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి, డిసిసిబి డైరెక్టర్ ఐలూరి వెంకటేశ్వర రెడ్డి , మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు బండారు నరసింహారావు , తల్లపరెడ్డి నాగిరెడ్డి, సర్పంచ్ మారాబత్తుల మోహన్రావు, య ర్రమల శ్రీనివాసరెడ్డి, శీలం వెంకట్రామిరెడ్డి, షేక్. జానీ బాషా, గంగారపు కృష్ణారావు గంగారపు ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ రిజిస్ట్రేషన్ చేయించుకున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

**- పగడాల నాగరాజు అతని బినామీ దారులపై కేసులు నమోదు చేయాలి**

**- ఇంటిపై సర్వహక్కులు కలిగిన మాకు ప్రభుత్వం న్యాయం చేయాలి**

**- విలేకరుల సమావేశంలో బాధితులు**



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్)**

ఖమ్మం నగరంలోని గట్టయ్య సెంటర్, బోడెపూడి స్తూపం సమీపంలో 15-16-152 గల ఇంటి విషయంలో కోర్టు నుండి స్టేటస్కో ఆర్డర్ ఉన్నప్పటికీ అక్రమ రిజిస్ట్రేషన్ చేసుకుని దౌర్జన్యంగా ఇంట్లో ఉంటున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని గోలి భానుకుమార్ జిల్లా అధికారులను కోరారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో భానుకుమార్ మాట్లాడుతూ.. 1990లో గట్టయ్య సెంటర్లో 15-16-152 గల ఇంటిని మా అన్నయ్య గోలి విశ్వనాథం, అతని భార్య గ్రేసమ్మ కొనుక్కొని జూన్ 2,1990 న రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. వారికి పిల్లలు లేనందున తమ్ముడునైన నా కూతురు చైతన్యకు చెందినట్లుగా ఆ ఇంటిని వారు ఏప్రిల్ 6, 2015న వీలునామా రాశారనీ అక్టోబర్ 17, 2015 అన్నయ్య విశ్వనాథం చనిపోయారనీ, విశ్వనాథం చనిపోక ముందే మూడు సంవత్సరాల క్రితమే మా వదిన గ్రేసమ్మ వదిలేసి వెళ్లిపోయి చిలకలూరిపేటలో ఉంటుందనీ తెలిపారు.అన్నయ్య చనిపోయిన తరువాత ఆస్తికోసం వచ్చిన గ్రేసమ్మతో గొడవ జరిగితే, కోర్టు మాకు అనుకూలంగా స్టే ఆర్డర్ ఇచ్చిందనీ,గ్రేసమ్మ చిలకలూరిపేటకు చెందిన తన మేనల్లుడు రేపాకుల రత్నరాజుతో వచ్చి అక్రమ పద్ధతిలో శ్రీహరిబాబు పేరుమీద ఆ ఇంటిని డమ్మీ రిజిస్ట్రేషన్ చేయించుకుని, మరలా దానిని ఖమ్మంకు చెందిన పగడాల నాగరాజుకు రూ. 36,20, 000లకు అమ్మినట్టు వ్రాసుకున్నారనీ తెలిపారు .నాగరాజు ఆ ఇంటిని అక్రమ పద్దతిలో రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడని ,ఇంట్లో ఉంటున్న చైతన్యను బలవంతంగా గెంటేసి తన బినామీ ఎస్కే అబ్బాస్ ను ఆ ఇంట్లో కిరాయికి ఉంచుతున్నాడని ఇట్టి విషయమై సిపి, కలెక్టర్, పోలీస్ స్టేషన్ లలో ఫిర్యాదు చేసిన సమస్య పరిష్కారం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పగడాల నాగరాజు అధికారులను తప్పుదోవ పట్టించి ఇంటిని ఆక్రమించుకునేందుకు గత అధికార పార్టీ అండదండలతో కుటిల రాజకీయాలు చేస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నాడని ఆరోపించారు. గత ప్రభుత్వం ఓడిపోయి కాంగ్రెస్ ప్రభుత్వం రావడంతో అధికారుల దగ్గర నాగరాజు ఆటలు సాగవని తెలిసి ఈ నెల 4న ఖమ్మం టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసి మా ఇంటి వద్దకు వెళ్లితే దాడి చేసినట్లు మాపైనే కేసులు నమోదు చేయించారని తెలిపారు .సదరు ఇంటిపై ఉన్న మా హక్కు పత్రాలను, కోర్టు ఆర్డర్లను పరిశీలించి మాకు న్యాయం చేయాలని కోరారు. అదేవిధంగా అక్రమ రిజిస్ట్రేషన్ చేసుకొని కోర్టు ఆర్డర్ ను ధిక్కరించి ఇంటిని ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్న పగడాల నాగరాజు, అతని బినామీ అబ్బాస్పై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. కాంగ్రెస్ నేత ముస్తాఫా పై ఉన్న రౌడీషీట్ ను హైకోర్టు కొట్టి వేయడం జరిగిందని, అయినా కూడా కొందరు వ్యక్తులు ముస్తఫాను రౌడీ షీటర్ అంటూ విమర్శించే వారిపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో వాడపల్లి వెంకటేశ్వరావు, నక్క సుమన్, యోహాన్, సుభాని, స్టాలిన్ పాల్గొన్నారు.

# కొల్లి శాంతమ్మ ఆదర్శప్రాయురాలు..

**-సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని....**



**చింతకాని సూర్య మేజర్ న్యూస్:-**
కొల్లి శాంతమ్మ ఆదర్శప్రాయురాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పేర్కొన్నారు రాఘవపురం గ్రామానికి చెందిన సిపిఐ సీనియర్ నాయకులు కొల్లి గోవిందరావు మాతృమూర్తి కొల్లి శాంతమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించారు. శాంతమ్మ దశదిన కర్మ సోమవారం రాఘవపురంలో జరిగింది ఈ కార్యక్రమానికి హాజరైన కూనంనేని నేటి తరానికి శాంతమ్మ ఆదర్శప్రాయురాలన్నారు శాంతమ్మ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు నివాళులర్పించిన వారిలో సిపిఐ జాతీయ కౌన్సిల్ సభ్యులు భాగం హేమంతరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు జమ్ముల జితేందర్ రెడ్డి, ఏపూరి రవీంద్రబాబు, కొండపర్తి గోవిందరావు,పోటు కళావతి,తాటి వెంకటేశ్వర్లు,ఏపూరి లతాదేవి, మహిళా నాయకురాలు తాటి నిర్మల మండల కార్యదర్శి పావులూరు మల్లికార్జునరావు సహాయ కార్యదర్శి మహేష్, గోపాలరావు జిల్లా కౌన్సిల్ సభ్యులు రాసాల మోహనరావు, కూచిపూడి రవి,పగిడిపల్లి యేసు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పువ్వాళ దుర్గాప్రసాద్ ఎంపీపీ పూర్ణయ్య కొదుమూరు సర్పంచ్ నక్కనబోయిన సుజాత,ఎంపిటిసి నారాపోగు హేమ నాయకులు దొబ్బల వెంగళరావు ఉన్నారు.

# శతాధిక వృద్ధురాలు ఆకుమంచమ్మ మృతి

**-నివాళ్లు అర్పించిన కాంగ్రెస్ నేతలు**



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**
సింగరేణి(కారేపల్లి డిసెంబర్ 8)మండల పరిధిలో శతాధిక వృద్ధురాలు కారేపల్లి మండల ఉసిరికాయలపల్లి మాజీ ఉపసర్పంచ్ కొమ్ము వెంకన్న మాతృమూర్తి కొమ్ము ఆకుమంచమ్మ(101) సోమవారం మృతి చెందింది.వృద్ధాప్య సమస్యలతో బాధపడుతున్న ఆమె ఇంటివద్దనే మృతి చెందింది. మృతురాలికి ఐదుగురు కుమారులు,ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. అకుమంచమ్మ మృతి విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళ ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు యడ్లపల్లి సంతోష్ లు మృతదేహాన్ని సందర్శించి నివాళ్లు అర్పించారు. అంత్యక్రియాలలో పాల్గన్నారు. కుటుంబ సభ్యులను కలిసి వారి సానుభూతిని తెలిపారు. వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్నాయక్ ఫోన్లో కొమ్ము వెంకన్న పరామర్శించారు. ఈకార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు గుగులోత్ హర్షానాయక్,ఎన్ఎస్యుఐ అధ్యక్షులు సునావత్ సాయికిరణ్, కాంగ్రెస్ నాయకులు దాసరి ఐలయ్య, గడ్డం వెంకటేశ్వర్లు,ఇస్లావత్ శంకర్, గుంపిడి నాగేశ్వరరావు,రాచబండి నాగేశ్వరరావు,గొడుగు వీరభద్రం, గొల్లమందల రాములు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ నూతన క్యాలెండర్ను ఆవిష్కరించిన రేణుకాచౌదరి

**- కట్లారంగారావు టిపిసిసికార్యదర్శి.**



**వైరాసూర్యమేజర్ న్యూస్:-**
కాంగ్రెస్ పార్టీ న్యూ ఇయర్ క్యాలెండర్ను ఆవిష్కరించిన కేంద్ర మాజీ మంత్రివర్యులు శ్రీమతి రేణుకా చౌదరి. వైరా. టి పి సి సి కార్యదర్శి, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ కో కన్వీనర్ కట్ల రంగారావు ముద్రించిన నూతన సంవత్సర కాంగ్రెస్ పార్టీ క్యాలెండర్ ను కేంద్ర మాజీ మంత్రివర్యులు శ్రీమతి రేణుక చౌదరి హైదరాబాదులోని తన నివాసంలో ఆవిష్కరించడం జరిగింది. అనంతరం ఆమె మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థులను కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గెలిపించడంలో కష్టపడి కీలక పాత్ర పోషించి తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో తీసుకుని వచ్చారని 2024 సంవత్సరంలో ఖమ్మం జిల్లాలోని ప్రజలు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్య అష్ట ఐశ్వర్యాలతో జీవించాలని ఆమె ఆకాంక్షించారు. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల్ని కూడా అదే రీతిలో గెలిపించి కేంద్రంలో కూడా కాంగ్రెస్ పార్టీని అధికారులు తీసుకురావాలని ఆ మ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులుకట్ల సంతోష్,కట్ల నాగరాజు, నంద్రు నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటికి అయోధ్య రామయ్య తలంబ్రాలు





**కల్లూరు జనవరి8(సూర్య న్యూస్):**
శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్రం అయోధ్య నుంచి వచ్చిన తలంబ్రాలను సోమవారం మండలం లింగాల గ్రామంలో దేవరపల్లి వెంకటేశ్వరరావు (అబ్బాయి గారు) ఆధ్వర్యంలో గ్రామ పురవీధులలో తిరిగి ఇంటింటికి పంపిణీ చేశారు. తొలుత రామాలయ ఆలయం నుంచి స్వామివారి తలంబ్రాల కలశం చెంబును రామభక్తులు నెత్తిన ఎత్తుకొని లింగాల పుర వీధిలోని ఇంటింటికి తిరుగుతూ శ్రీరామ నామము జపిస్తూ స్వామివారి విధి విధానాలను వివరిస్తూ తలంబ్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దేవరపల్లి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గ్రామ ప్రజలు రాములవారి తలంబ్రాలు నిలువ చేసుకొని ఇళ్లల్లో శుభకార్యాలు జరిగిన సమయంలో వినియోగించుకోవచ్చని, ఈనెల 22న అయోధ్యలో రాములవారి మూల విరాట్ ప్రతిష్ట పూర్తయిన తర్వాత పంపిణీ చేసిన తలంబ్రాలు శిరస్సులో ధరించాలని ఆ రోజు సాయంత్రం తమ ఇళ్ళ ముందు ఐదు అంతకన్నా ఎక్కువ దీపాలు వెలిగించి పూజలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో దేవరపల్లి కుమారి, వెంకటేశ్వరరావు,దేవరపల్లి మంగపతి, మట్టూరి రమాదేవి, రామారావు,దేవరపల్లి భాస్కరరావు, మద్దినేని లోకేశ్వరరావు, చెరుకూరి మోహన్ రావు ,వేపూరి సాంబశివరావు, తెళ్ళూరి రాములు భక్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులు ఈదరాజు - రూపను ఆశీర్వదించిన

**-దైవజనులు,రాజకీయ నాయకులు పెద్దలు**



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**
మండల కేంద్రంలోని సీతా రామ ఫంక్షన్ హాల్ లో వడ్లమూడి పిలుఫ్ (లేటు) ధనమ్మ కుమార్తె రూప - ఈదరాజు వివాహ కార్యక్రమం దైవజనులు రెవరెండ్ డాక్టర్.యం. సిల్వరాజు బిషప్ ద్వారా పరిశుద్ధ వివాహం జరిపించడం జరిగింది.ఈ కార్యక్రమంలో అనేక మంది దైవజనులు పాల్గొన్నారు.కార్యక్రమం అనంతరం అధికారులు, రాజకీయ నాయకులు, బంధువులు,స్నేహితులు, శ్రేయోభిలాషులు హాజరై అక్షింతలు వేసి ఆశీర్వదించారు.

# కాంగ్రెస్ పార్టీ కండువా కప్పు కోండి...

### -లేకపోతే ఇల్లు పీకీస్తం....





ఇంటి పన్ను రసీదు



ఇంటి తిరుపతమ్మ

**చింతకాని సూర్య మేజర్ న్యూస్:-**

మండలం పరిధిలోని రామకృష్ణాపురం గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న ఖమ్మం బోనకల్ ప్రధాన పక్కన 30 సంవత్సరాలుగా నివాసం ఉంటున్నటువంటి ఇంటి తిరుపతమ్మ అనే నిరుపేద మహిళ ను ని ఇంటిని కూల్చేటందుకు అదే గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రయత్నిస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ కండువా కప్పుకోండి లేకపోతే ఇల్లు పికీస్తాం అని బెదిరిస్తూ ఆ కుటుంబం పై దౌర్జన్యానికి దిగుతూ ఆర్ అండ్ బి అధికారులను రప్పించి భయాందోళన గురి చేస్తున్నటువంటి విషాదకరమైన



విషయం రామకృష్ణాపురం గ్రామంలో చోటుచేసుకుంది.ప్రభుత్వం మాదే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చింది మేము చెప్పిందే వేదం చెప్పినట్టు వినకపోతే ఏం జరిగిద్దో చూపిస్తాం అని బెదిరిస్తున్నారని ఆమె కన్నీటి పర్వతమైనది.ఇట్టి విషయమై బాధితురాలని వివరణ కోరగా ప్రభుత్వానికి అవసరం వచ్చి ఇల్లు తీసేయమంటే తీసేస్తానని అధికారులకు చెప్పామని అయినా కూడా ఆర్%డ%బి అధికారులు వచ్చి మీ ఇల్లు తీసేయమని రాతపూర్వకంగా రాసిచ్చారని అందుకే వచ్చామని గత మూడు రోజులుగా తిరుపతి గోవిందరావు, గాదె రాముడు, ఉసికెల లక్ష్మీనారాయణ,తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు వచ్చి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకొవాలని బెదిరిస్తున్నారని ఆమె విలేకరుల ముందు కన్నీటి పర్యంతమయ్యారు.

## పెంట్యాల సైదేశ్వరరావు దశదినకర్మ కి హాజరైన నామా,కొండబాల....

**చింతకాని సూర్య మేజర్ న్యూస్:**



చింతకాని మండలం ప్రొద్దుటూరులో బీఆర్ఎస్ చింతకాని మండల పార్టీ అధ్యక్షులు పెంట్యాల పుల్లయ్య అన్న పెంట్యాల సైదేశ్వరరావు ఇటీవల మృతి చెందగా, సోమవారం గ్రామంలో జరిగిన దశ దిన కర్మ కార్యక్రమంలో ఎంపీ నామ నాగేశ్వరరావు క్యాంప్ కార్యాలయం నుంచి పలువురు హాజరై, సైదేశ్వరరావు చిత్ర పటానికి పూల మాల వేసి, శ్రద్ధాంజలి ఘటించి, సంతాపం తెలిపి, ఘనంగా నివాలర్పించారు.వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ధైర్యం చెప్పి, భరోసా కల్పించారు. సైదేశ్వరరావు ఆత్మకు శాంతి కలగాలని దైవాన్ని ప్రార్థించారు. కార్యక్రమంలో ఎంపీ క్యాంప్ కార్యాలయం. ఇంచార్జ్ కనకమేడల సత్యనారాయణ , బీఆర్ ఎస్ చింతకాని మండల పార్టీ అధ్యక్షులు పెంట్యాల పుల్లయ్య , జిల్లా టెలికాం సలహా మండలి సభ్యులు చిత్తారు సింహాద్రి యాదవ్, బీఆర్ఎస్ నాయకులు బత్తుల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే రాగమయికి వినతిపత్రం అందజేత

### -పెనుబల్లి ప్రధాన రహదారి ఇరువైపులా డ్రైనేజీ నిర్మించాలని వినతిపత్రం



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

పెనుబల్లి మండలం పెనుబల్లి గ్రామ ప్రధాన రహదారికి ఇరువైపులా డ్రైనేజి వ్యవస్థని నిర్మించాలని సత్తుపల్లి ఎమ్మెల్యే మట్ట రాగమయి దయానంద్ కి పెనుబల్లి కాంగ్రెస్ నాయకులు పొట్లపల్లి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో వినతి పత్రం అందించారు. పెనుబల్లి గ్రామంలో రహదారి ఇరువైపులా డ్రైనేజ్ వ్యవస్థ లేకపోవడంతో వర్షాకాల సమయంలో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని గడిచిన ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీని నెరవేర్చాలని సత్తుపల్లి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో వినతి పత్రం అందించారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే డ్రైనేజీ నిర్మాణం అంచనా రూపొందించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేస్తామని నిధులు సమకూర్చి ఇచ్చిన మాటను నెరవేరుస్తామని ఎమ్మెల్యే రాగమయి హామీ ఇచ్చారని పొట్లపల్లి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్వతంత్ర క్రైస్తవ కమిటీ సంఘం ఆవిష్కరణ

### -రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నూతన మండల కమిటీ ఎన్నిక




**కల్లూరు జనవరి 08 (సూర్య న్యూస్):**

స్వతంత్ర క్రైస్తవ కమిటీ సంఘం (ఏఐసీసీ) మండల అధ్యక్షులు బ్రదర్ తేళ్ళూరి సంజీవరావు అధ్యక్షతన మండల కేంద్రంలోని టీజీఎం వర్షిప్ సెంటర్ నందు క్రైస్తవ పాస్టర్ ల ముఖ్య సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్వతంత్ర క్రైస్తవ కమిటీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు రెవ.పి ఏనోష్ కుమార్ ,ఉపాధ్యక్షులు నిర్మల్ కుమార్, కార్యదర్శి కెనడి రాజ్ పాల్గొని స్వతంత్ర క్రైస్తవ కమిటీ సంఘం రాష్ట్ర కమిటీ ఆవిష్కరణ చేశారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ క్రైస్తవుల అభ్యున్నత కొరకు స్వతంత్ర క్రైస్తవ కమిటీ సంఘం పనిచేస్తుందని తెలిపారు. సమాజంలో క్రైస్తవుల హక్కుల కొరకు పోరాటమే సంఘం యొక్క ముఖ్య ఉద్దేశమని తెలియజేశారు. క్రైస్తవ మందిర నిర్మాణాల అనుమతుల కొరకు, ప్రతి మండలంలోని క్రైస్తవుల బరేల్ గ్రౌండ్ ఏర్పాటు చేయాలని, క్రైస్తవ సేవకులకు గౌరవ వేతనం చెల్లించాలని, దళిత క్రైస్తవులను ఎస్సీలుగా గుర్తించాలనే లక్ష్యంతో సంఘం పనిచేస్తుందని అన్నారు. అనంతరం మండల నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది.

ఏఐసీసీ నూతన మండల అధ్యక్షులుగా తేళ్ల ఎబినేజర్, జనరల్ సెక్రెటరీగా మోదుగు జాన్ పరంజ్యోతిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా పెరుమళ్ళ దయాకర్, జాయింట్ సెక్రెటరీ దొండపాటి సమర్పణ పాల్, కోశాధికారి కట్ట మహేష్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ గౌడిపేరు జీవన్ కుమార్, గౌరవ సలహాదారులుగా బ్రదర్ తేళ్ళూరి సంజీవరావు, కార్యవర్గ సభ్యులుగా ఆదూరి రాజశేఖర్, జీ వి దాసన్న, నాచిముత్తు సుందర్ రాజు లను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఏఐసీసీ జిల్లా కార్యదర్శి ధర్నాశి బాలరాజు, మీడియా అధ్యక్షులు దాసరి డేవిడ్ రాజు, పి డి దాసు, ఐదు మండలాల పాస్టర్ లు పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాల ఆకస్మిక తనిఖీ....



**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్ ..**

ఎరువుల డీలర్లు అందరూ పిఓఎస్ మెషీన్ ద్వారా మాత్రమే ఎరువులను విక్రయించాలని, డీలర్ల వద్దకు స్టాక్ వచ్చిన వెంటనే డి.వో సంఖ్యను నమోదు చేసి స్టాక్ ను వెంటనే రిసీవ్ చేసుకోవాలని వ్యవసాయ శాఖ కూసుమంచి డివిజన్ సహాయ సంచాలకులు విజయచంద్ర అన్నారు.మండలంలోని పాలేరు నరసింహులగూడెం, జీళ్లచెరువు గ్రామాలలోని ఎరువుల దుకాణాలను స్థానిక ఏఓ వాణితో కలిసి తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన వ్యవసాయ శాఖ నూతనంగా ప్రవేశ పెట్టిన ఫర్టిలైజర్ ఇన్వెంటరీ వెరిఫికేషన్ సిస్టం అనే యాప్ ద్వారా ఎరువుల దుకాణాలను పరిశీలించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతివారం ఈ యాప్ ద్వారా మండల వ్యవసాయ అధికారి 10 షాపులను, ఏడీఏ 10 షాపులను తనిఖీ చేస్తారని తెలియజేశారు. గోడౌన్లలో ఎరువుల కట్టలను లెక్కించేందుకు వీలుగా సరిగా నెట్టింగ్ వేసుకోవాలన్నారు.డీలర్లు అందరూ రిజిస్టర్లను ఎప్పటికప్పుడు అప్డేట్ చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆయా దుకాణాల లైసెన్స్ దారులు,నిర్వాహకులు పాల్గొన్నారు.

## విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి: దుర్గ భవాని




**ఏన్కూర్ సూర్య మేజర్ న్యూస్ :**

విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు దుర్గ భవాని అన్నారు. సోమవారం ఏన్కూర్ లో జరిగిన పదోవ మండల మహాసభ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సభను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని, నూతన జాతీయ విద్య విధానాన్ని రద్దుచేసి శాస్త్రీయ, లౌకిక విలువలతో కూడిన విద్య విధానం రూపొందించాలని ఆమె డిమాండ్ చేశారు. నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని అన్నారు. గురుకులల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల ను రెగ్యులర్ చేయాలి, హెల్త్ కార్డులు మంజూరు చేయాలి, 45 సంవత్సరాలు దాటిన వారికి మినహాయింపు ఇవ్వాలి, వీటితోపాటు పలు సమస్యలపై మాట్లాడారు. అనంతరం నూతన పదోవ మండల మహాసభ కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మి కుమారి, సుధాకర్ రావు, వెంకటరత్నం, శ్రీదేవి, నాగేశ్వరరావు, రాచంద్, లక్ష్మి, శ్యాం కుమార్, శ్రీనివాస్ రాజ్, తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని మొదటిసారిగా సందర్శిస్తున్న

### -రాష్ట్ర మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
### -కాంగ్రెస్ పార్టీ,కార్యకర్తలు నాయకులు అత్యధిక సంఖ్యలో పాల్గొనండి
### -మండల కాంగ్రెస్ పార్టీ నాయకుడు మాజీ సొసైటీ చైర్మన్ ముత్తినేని వీరయ్య

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ప్రారంభించిన తర్వాత మొదటిసారిగా బుధవారం సందర్శిస్తున్న తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖల మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ది.10.01.2024న కూసుమంచి లోని ఎమ్మెల్యే కార్యాల యాన్ని సందర్శిస్తున్న సందర్భంగా నాయకులు కార్యకర్తలు అబి,మానులు పాల్గొని విజయవంతం చేయవలసిందిగా నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు తెలియజేస్తు నాచేపల్లి మాజీ సొసైటీ చైర్మన్ ముత్తినేని వీరయ్య ఈ సందర్భంగా సూర్య దినపత్రిక ప్రతినిది తో మాట్లాడుతూ మండలంలోని ప్రతి గ్రామము నుండి కార్యకర్తలు నాయకులు కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# ఆటో డ్రైవర్లకు అండగా ఉంటాం... అధైర్య పడొద్దు

**- మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి**



**ఖమ్మం సూర్య బ్యూరో:**
ఆటో డ్రైవర్లకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని ఎవరూ అధైర్య పడవద్దని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి ఆటో డ్రైవర్లకు హామీ ఇచ్చారు.ఖమ్మంలోని మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో ఐటీ హబ్ , ఎన్టీఆర్ సర్కిల్ ,బల్లేపల్లి అడ్డాలకు చెందిన సూమారు 200మంది ఆటో డ్రైవర్లు ఐ ఎన్ టీ యూ సీ ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ విప్లవ కుమార్ ఆధ్వర్యంలో తుంబూరు దయాకర్ రెడ్డి సమక్షంలో ఐ ఎన్ టీ యూ సీ యూనియన్ లో చేరడం జరిగింది. ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ... ఆటో డ్రైవర్ల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందన్నారు. పార్టీ మేనిఫెస్టోలో ప్రతి ఆటో డ్రైవర్ కు సంవత్సరానికి రూ. 12000/- లతో పాటు సంక్షేమ బోర్డు ఏర్పాటుకు హామీ ఇచ్చిందని అన్నారు. గతంలో మంత్రి పొంగులేటి ఆటో డ్రైవర్లకు హెల్త్ కార్డులు ,ఖాకీ చొక్కాలు ఇచ్చారని ఎల్లప్పుడూ శ్రీనివాస రెడ్డి సహాయసహకారాలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టీ యూ సీ ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు సైదులు, ఉపాధ్యక్షులు బొల్లిని నాగరాజు యాదవ్, కోశాధికారి తోట సైదులు, నగర అధ్యక్షులు జంగిపల్లి ప్రసాద్, ఉపాధ్యక్షులు పాషా, ప్రవీణ్, నాయకులు యం. నాయుడు, అడ్డా కమిటీ సభ్యులు వీరెందర్ రెడ్డి, బాలకృష్ణ, శంకర్, వీరబాబు, శంకర్, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

**- జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్**



**ఖమ్మం, (సూర్య బ్యూరో)**
పరిష్కార స్వభావం కలిగిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని, ప్రజా సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం నూతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన "గ్రీవెన్స్ డే"లో పలు సమస్యలకు సంబంధించి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించి తగు చర్యలకై సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా సత్తుపల్లి మండలం బేతుపల్లి గ్రామంకు చెందిన గుడిమెట్ల కన్యాకుమారికి సర్వేనెం.178/యులో 0.0650 ఎకరాలు మిస్సింగ్ సర్వేనెం.కు సంబంధించి, చింతకాని మండలం పాతర్లపాడు గ్రామంకు చెందిన మార్కపూడి నాగేశ్వరరావుకు సర్వేనెం.237/అ/3,లో 0.37 గుంటలు, 237/6/4/2/2లో 0.0950 గుంటల సక్సేషన్‌కు సంబంధించి, కల్లూరు మండలం రఘునాథగూడెంకు చెందిన మారీదు సీతారామవమ్మకు సర్వేనెం.46/ఆ/2/2లో 0.19 గుంటల సక్సేషన్ సమస్యలను జిల్లా కలెక్టర్ సత్వరమే పరిష్కారం చూపి ఉత్తర్వు ప్రతులను జారీచేశారు. కొణిజర్ల మండలం పల్లిపాడు గ్రామంకు చెందిన రైతులు తమ చేలకు కరెంటు కనెక్షన్ ఇప్పించగలరని, 30 డిడిలు తీసి చెల్లింపులకు సిద్దంగా ఉన్నామని తమకు కరెంటు ఇప్పించగలరని సమర్పించిన దరఖాస్తును తగు చర్యకై విద్యుత్ శాఖ పర్యవేక్షక ఇంజనీరుకు సూచించారు. కల్లూరు మండలం నూతనకల్ శివారు హనుమతండాకు చెందిన బి.శ్రీదేవి తాను తన మరిది బానోతు జోశ్యగారి వద్ద 1 ఎకరము 10 కుంటల వరి పొలము, తన మరదలు ఇ.రలిజా వద్ద 12.1/2 కుంటలు కొనుగోలు చేయడం జరిగిందని, అట్టి భూమికి సంబంధించి తల్లాడ తహశీల్దారు కార్యాలయంలో సమర్పించడం జరిగినది. పట్టాదారు పాసుపుస్తకము జారీచేయబడలేదని, అట్టి భూమికి రైతుబంధు కూడా రావడం లేదని తనకు పట్టాదారు పుస్తకము, రైతుబంధు ఇప్పించగలరని సమర్పించిన దరఖాస్తును తగు చర్య నిమిత్తం తల్లాడ తహశీల్దారు ఆదేశించినారు. సత్తుపల్లి పట్టణంకు చెందిన చిత్తలూరి నరసింహారావు, కోటేశ్వరరావు, ప్రతాప్‌రెడ్డి, ఒగ్గు భగవన్‌రెడ్డి, కె.సత్యనారాయణ, టి.చిట్టెమ్మలు సత్తుపల్లి మున్సిపాలిటీ పట్టణంలో మెయిన్‌రోడ్ ప్రక్కన ఉన్న వెంకటేశ్వర బార్ అండ్ రెస్టారెంట్ ప్రక్కన ఉన్న రోడ్‌కు మంజూరైన సిమెంటు రోడ్డును త్వరితగతిన పూర్తిచేయించగలరని సమర్పించిన దరఖాస్తును తగు చర్య నిమిత్త సత్తుపల్లి మున్సిపల్ కమీషనర్‌ను కలెక్టర్ ఆదేశించారు. కొణిజర్ల మండలం మల్లుపల్లి గ్రామంకు చెందిన రైతులు తాము ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలు ఉన్న వ్యవసాయ భూములు నీటి సదుపాయం లేక పంటలన్నీ ఎండిపోవడం జరుగుతుందని, పంటల సంరక్షణకు బోరు బావులు వేసుకోవడానికి అనుమతించ గలరని సమర్పించిన దరఖాస్తును ప్రభుత్వ నిబంధనలన మేరుకు తగు చర్య నిమిత్తం భద్రాచలం గిరిజనాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారికి సూచించారు. కూసుమంచికి చెందిన షేక్ గోరేమియా తాను హొటల్ వ్యాపారం చేసుకొని జీవిస్తున్నానని తన హొటల్ వద్దగల పెద్దమోరీ ద్వారా బస్టాండ్ నుండి వచ్చే మురుగునీటిని మోరీద్వారా వదలడం ద్వారా దుర్వాసనతో ఉండలేకపోవడం జరుగుతుందని అట్టి సమస్యను పరిశీలించి తనకు న్యాయం చేయగలరని సమర్పించిన దరఖాస్తును తగు చర్య నిమిత్తం కూసుమంచి ఎంపిడిఓను ఆదేశించారు. ఖమ్మం నగరం ధంసలాపురం కొత్తకాలనీకి చెందిన సోమనబోయిన రజిత తాను డిగ్రీ చదువుకొని కంప్యూటర్ పిజిడిప్లొమా చేసియున్నానని తాను ఒంటరి మహిళనని తనకు మీసేవా కేంద్రంకు అనుమతి ఇప్పించగలరని, పెనుబల్లి మండలం మండాలపాడు గ్రామంకు చెందిన జోనెబోయిన అన్నపూర్ణ మీ సేవా కేంద్రంకు అనుమతించగలరని సమర్పించిన దరఖాస్తులను తగు చర్య నిమిత్తం ఈ డిస్ట్రిక్ మేనేజర్‌కు సూచించారు. గ్రీవెన్స్ డే"లో అసిస్టెంట్ శిక్షణ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్ డి.మధుసూదన్‌నాయక్, ఆర్‌డిఓ గణేష్, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# డేటా ఎంట్రీ నమోదు ఎలాంటి పొరపాట్లు లేకుండా నమోదు చేయాలి

**జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్**

ఖమ్మం, (సూర్య బ్యూరో)డాటా నమోదు, ఎలాంటి పొరపాట్లు లేకుండా ఖచ్చితత్వంతో చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. సోమవారం కలెక్టర్, కొనిజర్ల మండలం తనికెళ్ల గ్రామంలోని విజయ ఇంజనీరింగ్ కళాశాలలో చేపడుతున్న డాటా ఎంట్రీ ప్రక్రియను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎన్ని దరఖాస్తులు ప్రజాపాలన పోర్టల్ లో నమోదు చేసింది, ఏమైనా సందేహాలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. రేషన్, ఆధార్ కార్డు నెంబర్లు జాగ్రత్తగా నమోదు చేయాలన్నారు. ఫిజికల్ దరఖాస్తులో ఉన్న వివరాలు సరితూగాలన్నారు. డాటా ఎంట్రీని ప్రత్యేక అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు. దరఖాస్తులను డాటా ఎంట్రీ ఆపరేటర్లు సూచించిన ప్రదేశంలో మాత్రమే నమోదు ప్రక్రియ చేపట్టాలని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారిణి సుమ, కొనిజర్ల ఎంపిడివో మహాలక్ష్మి, తహసీల్దార్ తఫజుల్ హుస్సేన్, అధికారులు తదితరులు ఉన్నారు.



# రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటిని మర్యాదపూర్వకంగా కలిసిన నూతన పోలీస్ కమిషనర్ సునీల్ దత్



**ఖమ్మం, (సూర్య బ్యూరో)** రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ని ఖమ్మం నగర పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సచివాలయం లోని మంత్రి కార్యాలయం లో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

# జాతీయ రహదారుల నిర్మాణాల్లో వేగం పెంచాలి

**ప్రజా రవాణా కోసం విలువైన భూములిచ్చే రైతుల త్యాగాలు గుర్తించాలి**

**భూ నిర్వాసితులు నష్టపోకుండా పరిహారం అందించాలని మంత్రి తుమ్మల ఆదేశాలు**





**ఖమ్మం, (సూర్య బ్యూరో)** ఖమ్మం జిల్లాకు మణిహారంగా మారనున్న అన్ని జాతీయ రహదారుల నిర్మాణాల్లో వేగం పెంచాలని వ్యవసాయ, మార్కెటింక్ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు ఆర్ అండ్ బీ అధికారులను ఆదేశించారు. సోమవారం సచివాలయంలో ఖమ్మం జిల్లాలో నిర్మాణంలో ఉన్న జాతీయ రహదారుల పనుల పురోగతి, రైతులకు అందించే పరిహారంపై ఆర్ అండ్ బీ అధికారులతో మంత్రి తుమ్మల సమీక్షించారు. ఖమ్మం-దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ హైవే, అమరావతి-నాగ్ పూర్ గ్రీన్ ఫీల్డ్ జాతీయ రహదారులకు సంబంధించిన పనుల పురోగతిపై చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ..ఖమ్మం-దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ హైవే కు సంబంధించి ఖమ్మం జిల్లా, తెలంగాణ సరిహద్దు వరకు ఎంట్రీ, ఎగ్జిట్ పాస్ ల నిర్మాణం ఎక్కడెక్కడ చేపడుతున్నారన్న వివరాలు అడిగి తెలుసుకున్నారు. జాతీయ రహదారికి విజయవాడ-జగదల్ పూర్ హైవే వద్ద గ్రీన్ ఫీల్డ్ హైవే కు ప్రవేశ, ముగింపు ద్వారాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఫలితంగా సత్తుపల్లి ప్రాంత ప్రజలతోపాటు నూజివీడు, తిరువూరు ప్రాంతాల వాసులకు రవాణా సౌకర్యం సౌలభ్యంగా ఉంటుందన్నారు. అమరావతి-నాగ్ పూర్ గ్రీన్ ఫీల్డ్ హైవే కు సంబంధించిన అలైన్ మెంట్ పై పునపరిశీలించాలని అధికారులను ఆదేశించారు. ఖమ్మం జిల్లాలో భూములు కోల్పోయిన రైతులకు మార్కెట్ ధరలకు అనుగుణంగా భూ సేకరణకు పరిహారం చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఖమ్మం నియోజకవర్గంతోపాటు పరిసర ప్రాంతాల్లో జాతీయ రహదారి కోసం కొత్తగా చేపట్టే భూసేకరణలో నిర్వాసితులకు ఎక్కడా హొఅన్యాయం జరగకుండా చూడాలన్నారు. నిర్వాసిత రైతుల భూముల ధరలు మార్కెట్ రేట్ల కన్నా అధికంగా పరిహారం చెల్లించేలా చూడాలన్నారు. ప్రజా రవాణా కోసం విలువైన భూములు ఇస్తున్న రైతుల త్యాగాలు గుర్తించి వారికి న్యాయం చేయాలన్నారు. ఖమ్మం-దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ హైవే లో ఖమ్మం నియోజకవర్గం పరిధిలో అవసరమైన అన్ని ప్రాంతాల్లో సర్వీసు రోడ్లు, అండర్ పాస్ లు ఏర్పాటు చేయాలన్నారు. రైతులు, ప్రజల రవాణాకు అనుకూలంగా ఉండేలా అన్నిరకాల వాహనాలు రాకపోకలు సాగించేలా, రైతుల ఉత్పత్తులు తరలించుకునే విధంగా అండర్ పాస్ లు చేపట్టాలన్నారు. గ్రీన్ ఫీల్డ్ రహదారికి భూములు ఇచ్చిన రైతులతోపాటు, రహదారి పక్కనే సాగు చేసుకునే రైతాంగానికి భవిష్యత్తులో ఎక్కడా ఇబ్బందులు తలెత్తకుండా హొచూడాలని మంత్రి తుమ్మల అధికారులకు దిశానిర్దేశం చేశారు. సమీక్ష సమావేశంలో ఆర్ అండ్ బీ సెక్రటరీ శ్రీనివాసరాజుతోపాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

# అమెరికా టెక్సస్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

- మృతి చెందిన ఖమ్మం జిల్లా వాసి.
- విచారం వ్యక్తం చేసిన మాజీ ఎమ్మెల్యే సండ్ర

పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....



ఖమ్మం జిల్లా వాసి ప్రవాస భారతీయుడు అమెరికాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. పెనుబల్లి మండలం వియం బంజర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు సీడీసీ చైర్మన్ ముక్కెర భూపాలరెడ్డి కుమారుడు ముక్కర సాయి రాజీవ్ రెడ్డి (33) అమెరికాలోని టెక్సాస్ రోడ్ లో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. గత కొన్ని సంవత్సరాల నుండి ఉద్యోగరీత్యా సాయి రాజీవ్ రెడ్డి అమెరికా పౌరసత్వం కలిగి అమెరికాలోని టెక్సాస్ లో ఉంటున్నాడు. భారతీయ కాలమాన ప్రకారం ఆదివారం రాత్రి అమెరికాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో రాజేష్ రెడ్డి మృతి చెందినట్లు వియ్యం బంజర్ లో నివాసం ఉంటున్న తండ్రి భూపాల్ రెడ్డికి సమాచారం అందింది. 2022 సంవత్సరంలో సాయి రాజీవ్ రెడ్డికి వివాహం జరిగింది. సాయి రాజీవ్ రెడ్డి స్వస్థలం ఎర్రుపాలెం మండలం తక్కెళ్ళ పాడు గ్రామం. తండ్రి ముక్కెర భూపాల్ రెడ్డి వియం బంజర్ గ్రామంలో స్థిర నివాసం ఉంటున్నాడు.

సాయి రాజీవ్ రెడ్డి మరణ వార్తతో, తక్కెళ్ళపాడు గ్రామంలో, పెనుబల్లి మండలంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. సాయి రాజీవ్ రెడ్డి మరణ వార్త తెలిసి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య విచారం వ్యక్తం చేశారు. చర్వాణి ద్వారా ముక్కెర భూపాల రెడ్డిని పరామర్శించారు. పెనుబల్లి మండలంలోని పలువురు రాజకీయ నాయకులు దిగ్భ్రాంతి వ్యక్తం చేసి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# ఎంత ఉన్నతమైనది... తాడిచెట్టు జన్మ...

## - తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీలో కరుణాకర్

ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్





తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం కమిటీ నిర్వహించిన సమావేశంలో మేకపోతుల వెంకటరమణ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టబోయే 23 - 24 బడ్జెట్లో కల్లుగీత కార్మికల సంక్షేమానికి ఐదువేల కోట్లు రూపాయలు కేటాయించాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుందని ధరణి సెంటు భూమి కూడా లేకుండా వృత్తిపైన ఆధారపడి జీవిస్తున్నారు... ఖమ్మం జిల్లా నాయకులు కల్లు గీతకార్మిక సంఘం నాయకులు కొండం కరుణాకర్ మాట్లాడుతూ.. ఎంత ఉన్నతమైనది తాడిచెట్టు జన్మ రాష్ట్రంలో 5 లక్షల కుటుంబాలు కల్లు గీత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నారని, తాళ్లు ఎక్కే క్రమంలో ప్రమాదం జరిగి చనిపోవడం, కాళ్లు చేతులు నడుములు విరిగిపోవడం జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ప్రమాద నివారణ చర్యలు తీసుకొని సేఫ్టీ మోకులు తో పాటు బైక్లు కూడా అందించాలన్నారు. 23-24 బడ్జెట్లో గీత కార్మికులకు కేటాయించిన నిధులను వెంటనే విడుదల చేయాలని కోరారు. అదే విధంగా సర్వాయి పాపన్న జయంతి ఉత్సవాలు అధికారికంగా నిర్వహించాలి. ఒక సామాన్యమైన కల్లుగీత కార్మిక కుటుంబంలో పుట్టిన పాపన్న తన మిత్రులతో కలిసి సైన్యాన్ని ఏర్పాటు చేసుకొని మొఘల్ సామ్రాజ్యాన్ని ఎదిరించి రాజ్య స్థాపన చేశాడు. గోల్కొండ కోటని జయించి పరిపాలన సాగించాడు. మంచి పరిపాలన దక్షుడిగా చరిత్రలో నిలిచాడు.కుల, మత భేదాలు లేకుండా అందరినీ కలుపుకొని పోయాడు. గ్రామీణ దేవతలను ఆరాధించాడు. అందుకే పాపన్న స్ఫూర్తితో నేటితరం పనిచేయాలని, శ్రామిక రాజ్యం కోసం పోరాడాలన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సారథ్యంలో రచించిన రాజ్యాంగాన్ని రక్షించుకోవాలని, మతసామరస్యం, సామాజిక న్యాయం, ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు.

# అండగా మేమున్నాం...అధైర్య పడకండి

- ప్రతి పైసా అందేలా చూస్తాం
- ఓబీ కార్మికులకు ధైర్యం చెప్పిన ఎం.ఎల్.ఏ డా.మట్టా
- వారం రోజుల్లో న్యాయం చెయ్యండి
- పి.ఓని ఆదేశించిన ఎం.ఎల్.ఏ డాక్టర్ మట్టా

సత్తుపల్లి,సూర్య మేజర్ న్యూస్



రెక్కాడితే కాని డొక్కాడని కార్మికుల గత నాలుగు నెలలుగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.సహనం నశించి,కడుపు మండి యాజ మాన్యంపై ఫిర్యాదు చేసేందుకు స్టేషన్ మెట్లెక్కారు.విషయం తెలుసుకున్న శాసన సభ్యురాలు డా.మట్టా రాగమయిదయానంద్ విజయ్ కుమార్ సోమవారం సింగరేణి పి.ఓని కలిసి పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అధైర్య పడవద్దని అండగా మేమున్నామని కార్మికులకు భరోసా కల్పించటమే కాకుండా వారం రోజుల్లో కార్మికుల సమస్యను పరిష్కరించాలని పి.ఓను ఆదేశించారు.జలగం వెంగళరావు ఓసిలో మట్టి పనులు చేసేందుకు ప్రైవేట్ సంస్థ జి.కే.ఆర్ కంపెనీ ఒప్పందం చేసుకుని గత కొన్ని నెలలుగా పనులు నిర్వహిస్తుంది.కంపెనీ ఆధ్వర్యంలో సుమారు 800 నుండి 1000 మంది కార్మికులు విధులు నిర్వహిస్తున్నారు.వారికి సుమారుగు నాలుగు నెల నుండి వేతనాలు,8 నెలుగా పి.ఎఫ్ అందించకపోగా,గత పది రోజులుగా మెస్ ను సైతం బంద్ పెట్టారు.దంతో ఆగ్రహించిన కార్మికులు పలు దఫాలుగా యాజమాన్యంతో చర్చించిన వాయిదాలు తప్ప ఫలితం లేకపోవటంతో చేసేది లేక పోలీసులను ఆశ్రయించారు.విషయం తెలియటంతో ఎం.ఎల్.ఏ డా.మట్టా హుటాహుటిన కార్మికులను కలుసుకుని సమస్యను తెలుసుకుని జి.కే.ఆర్ యాజమాన్యంతో మా ట్లాడి తక్షణమే వారి జీతాలు ఏరియర్స్ తో సహా చెల్లించాలని ఆదేశించారు.జె.వి.ఆర్ ఓసి పిఓని సమస్య పరిష్కరం అయ్యే దిశగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఎం.ఎల్.ఏ వెంట జిల్లా కాంగ్రెస్ నాయకులు డా.మట్టా దయానంద్ విజయ్ ,మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ సున్నా రామకృష్ణ,ఐ.ఎన్.టి.యూ.సి రాష్ట్ర కార్యదర్శి నరుకుళ్ళ అప్పారావు,నాయకులు ధనుంజయ్, కమల్ పాషా, వంగరి రాకేష్,దిలీప్,అజయ్ విరివాడ,మహేష్,మానుకోట ప్రసాద్,గణేష్ తదితరులు పాల్గొన్నారు.



# అయోధ్య రామయ్య అక్షింతలు ఇంటింటికి పంపిణీ చేసిన బానోత్ పంతులు

కల్లూరు జనవరి8(సూర్య న్యూస్):



శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్రం అయోధ్య నుంచి వచ్చిన అక్షింతలను సోమ వారం కల్లూరు మండలం వాచ్య నాయక్ తండ గ్రామంలో బానోతు పంతులు ఆధ్వర్యంలో పురవీధులలో ఇంటింటికి పంపిణీ చేశారు. తొలుత రామాలయం ఆలయం నుంచి స్వామివారి అక్షింతలు కలశం చెంబును రామభక్తులు నెత్తిన ఎత్తుకొని ఊరిలో వీధిలోని ఇంటింటికి తిరుగుతూ శ్రీరామ నామము జపిస్తూ, అక్షింతలను ఇంటింటికీ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బానోతు పంతులు మాట్లాడుతూ గ్రామ ప్రజలు రాములవారి అక్షింతలను నిలువ చేసుకొని ఇళ్లల్లో శుభకార్యాలు జరిగిన సమయంలో వినియోగించుకోవచ్చని ఈనెల 22న అయోధ్యలో రాములవారి మూల విరాట్ ప్రతిష్ట పూర్తయిన తర్వాత పంపిణీ చేసిన అక్షింతలను శిరస్సులో ధరించాలని ఆ రోజు సాయంత్రం తమ ఇళ్ళ ముందు ఐదు అంతకన్నా ఎక్కువ దీపాలు వెలిగించి పూజలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బానోతు పంతులు, బానోత్ హరికృష్ణ, బానోత్ కాంతారావు, బానోత్ బద్రు, బానోత్ కిట్టు, బానోత్ హనుమంతరావు, భానోత్ కిషోర్, బానోత్ గాంధీ, గ్రామ ప్రజలు, భక్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ రెడ్డి మృతి పట్ల సంతాపం తెలిపిన సండ్ర

- సాయి కుటుంబానికి చరవాణి ద్వారా ఓదార్పు

సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్



పెనుబల్లి మండలం, వి యం బంజర గ్రామానికి చెందిన సి.డి.సి చైర్మన్ ముక్కర భూపాల్ రెడ్డి కుమారుడు ముక్కర సాయి రాజీవ్ రెడ్డి సోమవారం అమెరికాలోని టెక్సాస్ లో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందటం పట్ల మాజీ శాసన సభ్యులు సండ్ర వెంకటవీరయ్య తీవ్ర విచారాన్ని వ్యక్తం చేసి, మృతి పట్ల సంతాపం తెలిపారు. సి డి సి చైర్మన్ ముక్కర భూపాల్ రెడ్డికి చరవాణి ద్వారా పరామర్శించి ధైర్యం చెప్పి ఓదార్చారు.

# మంత్రి పొంగులేటిని కలిసిన వినతిపత్రం అందజేసిన గిరిజన నాయకులు

కల్లూరు జనవరి8(సూర్య న్యూస్):



తెలంగాణ రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ని సచివాల యంలోని వారి ఛాంబర్ లో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన కల్లూరు మండల కాంగ్రెస్ నాయకులు. ఈ సందర్భంగా హనుమతండ గ్రామపంచాయతీ పరిధిలో హనుమ తండా, లక్ష్మా తండా, గనియా తండా, సంధ్యా తండా లో 70 సంవత్సరాల నుండి రైతులు సాగు చేస్తున్న కస్టూడియన్ భూముల గురించి రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి వివరించడం జరిగిందని మంత్రి పొంగులేటి సానుకూలంగా స్పందించి రైతులకు న్యాయం జరిగేలా చూస్తానని తెలిపారని సర్పంచ్ మోహన్ నాయక్ అన్నారు.

ఈ కార్యక్రమంలో హనుమతండ సర్పంచ్ ధరావత్ మోహన్ నాయక్, బానోతు రాంబాబు ,వార్డు నెంబర్ కొనశోతు రవికుమార్ , బానోత్ చందు, బానోత్ లాల్ సింగ్ నాయక్, ధరావత్ శివాజీ నాయక్ ,గూగుల్ ప్రసాద్ తరితరులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై టాస్క్ ఫోర్స్ పోలీసులు మెరుపు దాడి. 8 మంది అరెస్ట్.



దమ్మపేట సూర్య (మేజర్ న్యూస్ )-మండల పరిధిలోని పార్కల గండి గ్రామ సమీపంలో పేకాట ఆడుతున్న 8 మంది వ్యక్తులపై జిల్లా టాస్క్ ఫోర్స్ పోలీసులు బృందం మెరుపు దాడి నిర్వహించారు ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు ప్రకారం మండలంలోని పార్కుల గండి గ్రామ సమీపంలోని ఒక జీడి తోటలో కొందరు వ్యక్తులు పేకాట ఆడుతున్నారని నమ్మదగిన సమాచారంతో జిల్లా టాస్ఫోర్స్ సిఐ ప్రవీణ్ కుమార్, ఎస్సై సుమన్, పేకాట స్థావరంపై మెరుపు దాడి నిర్వహించి పేకాట ఆడుతున్న ఎనిమిది మంది వ్యక్తులను అదుపులోకి తీసుకొని 25 వేల రూపాయలు నగదును సోమవారం స్వాధీనం చేసుకున్నారు.

## పెటిఎ క్యాలెండర్ ఆవిష్కరించిన ఎస్‌టిఓ

అశ్వారావుపేట సూర్య, (మేజర్‌న్యూస్)-ఆదివాసీ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూపొందించబడిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను పేట ఎస్ టి ఓ రజియా సుల్తాన చేతుల మీదుగా ఆవిష్కరించారు. సోమవారం మండల కేంద్రం అశ్వారావుపేటలో గల ఎస్ టి ఓ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో వాటిని ఆవిష్కరించి పలువురికి ఎస్‌టిఓ అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఏటిఏ అధ్యక్షుడు కోర్సు రాజేష్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలు ప రిష్కరించడం కోసం ఎటిఎ నిరంతరం కృషి చేస్తుందని అన్నారు. నిలిచిపోయిన ఉపాధ్యాయ ప్రమోషన్లు మరియు బదిలీలు ప్రక్రియను కొనసాగించాలని అదేవిధంగా ఏజెన్సీ నుండి ఏజెన్సీ వారికి మాత్రమే ప్రమోషన్లు బదిలీలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో పద్దం రాము, తాటి శ్రీనివాస్, సున్నం ప్రసాద్, నాగరాజు, కోర్స రాజేష్, పద్దం శ్రీను, ఈసాల సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుల కళ్ళు కప్పి సిటీలోకి వస్తున్న భారీ వాహనాలు కథనానికి స్పందన


సూర్య

06 Jan 2024 - Page 12

పోలీసుల కళ్ళు కప్పి సిటీలోకి వస్తున్న భారీ వాహనాలు

లక్ష్మీదేవిపల్లి,సూర్య (మేజర్ న్యూస్ )- మండలంలో భద్రాచలం, మణుగూరు తదితర ప్రాంతాల నుంచి వచ్చే వాహనాలు బైపాస్ రోడ్ నుంచి వెళ్లకుండా నవభారత్ వయా చాతకొండ మీదుగా లక్ష్మీదేవిపల్లి సెంటర్ దగ్గర ప్రధాన కూడలి నుంచి సిటీలోకి భారీ వాహనాలు రావడంతో ఆ ప్రాంతంలో విద్యాసంస్థలు ఉండటంతో విద్యార్థుల తల్లిదండ్రులు స్థానికులు ట్రాఫిక్ తో బాగా ఇబ్బందులు ఎదురవుతున్నాయి ఎలాంటి ప్రమాదాలు జరగకముందే ముందస్తు చర్యలు తీసుకుని ఒక ట్రాఫిక్ కానిస్టేబుల్ ఏర్పాటు చేయాలనే సూర్య కథనానికి స్పందించిన ట్రాఫిక్ ఎస్ఐ నరేష్ ఎంటర్లో ఒక ట్రాఫిక్ కానిస్టేబుల్ ను ఏర్పాటు చేయటం జరిగింది .. ఎలాంటి ప్రమాదాలు



జరగకముందే ముందస్తు చర్యలు తీసుకున్న ట్రాఫిక్ ఎస్ఐ నరేష్ ను మండల ప్రజలు విద్యార్థుల తల్లిదండ్రులు అభినందనలు తెలిపారు.

## భూ రికార్డులను భద్రంగా ఉంచాలి - కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల

కొత్తగూడెం కలెక్టరేట్ ,సూర్య (మేజర్ న్యూస్ )- ఎంతో విలువైన భూ రికార్డులను అత్యంత భద్రతగా భద్రపరచాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తెలిపారు.సోమవారం సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడీ కార్యాలయంలో వంద సంవత్సరాల భూ రికార్డులు భద్రపరచుటకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన గదిని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చాలా విలువైన రికార్డులని, అత్యంత భద్రంగా భద్రపరచాలని చెప్పారు. రికార్డు రూమును పరిశీలించారు. అనంతరం సిబ్బందితో ఫోటోలు దిగారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాంబాబు, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడీ కుసుమ కుమారి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లందులో మహబూబాద్ డిపో బస్సు ప్రయాణికులకు షెల్టర్ లేదు



ఎండకు నిలబడలేక వాలిపోతున్న వృద్ధులు.
షెల్టర్ కట్టించాలని ప్రయాణికుల మొర.

ఇల్లందు టౌన్,సూర్య( మేజర్ న్యూస్)- ఇల్లందు బస్సు డిపో ప్రాంగణంలో మహబాద్ డిపో బస్సులు రోజుకు సుమారు 7, 8 బస్సులు రద్దీగా తిరుగుతూనే ఉంటాయి. రోజు వందలాది మంది ప్రయాణికులు ఇల్లందు నుండి మహబాద్ కు వెళ్తుంటారు. రోజుకు వేలాది రూపాయల ఆదాయం వస్తూనే ఉంటుంది. మహబాద్ బస్సు డిపో యాజమాన్యానికి మహబాద్ బస్సు ప్రయాణికులకు సౌకర్యం కల్పించాలనె ధ్యాసే లేదు. మహబాద్ బస్సు ప్రయాణికులకు సౌకర్యం లేక విలవిలలాడుతున్నప్పటికీ బస్సు యాజమాన్యము పట్టించుకోవడమే లేదు.పట్టించుకునే వారే కరువైపోయారు. ఇల్లందు నుండి మహబాదుకు పోయేందుకు ప్రయాణికులు, వృద్ధులు, మధ్య వయసు వారు ఎండలో నిలబడలేక కూర్చోవడానికి సీట్లు లేక వాలి పోతున్నారు. కనీసం మంచినీళ్ల సౌకర్యం అక్కడ లేదు. దీంతో ప్రయాణికులు పైన ఎండ, దాహానికి నీళ్లు కూర్చోవడానికి చోటు లేక ప్రయాణికులు సతమతమవుతున్నారు. కూర్చోటానికి చోటు ఎండకు నీడ లేక మహిళా వృద్ధులు అనేక అవస్థలు పడుతున్నారు. మహబాద్ డిపో వారు మంచినీటి సౌకర్యము, షెల్టర్ నిర్మించి ప్రయాణికులకు సేద తీర్చాలని వారు కోరుతున్నారు. వెంటనే మహబూబాబాద్ డిపో యాజమాన్యం స్పందించి,కల్పించుకొని యుద్ధ ప్రాతిపదిక మీద నీళ్ల సౌకర్యం, సిట్టింగ్, షెల్టర్ నిర్మించి ప్రయాణికులకు సేద తీర్చుతారని ఆశిద్దాం.

## సింగరేణి సి అండ్ ఎండి బలరాం నాయక్ ఐఆర్ఎస్ ను మర్యాదపూర్వకంగా కలిసిన మున్సిపల్ కాపు సీతాలక్ష్మి



కొత్తగూడెం ,సూర్య (మేజర్ న్యూస్ )-సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ గా నూతనంగా ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన డాక్టర్ బలరాం నాయక్ ఐఆర్ఎస్ ను కొత్తగూడెం మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. సింగరేణి సంస్థ అభివృద్ధికి ప్రభుత్వం కేటాయించిన ప్రతి బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ పదవికి వన్నెతెచ్చిన అధికారి బలరాం నాయక్ అని ప్రశంసించారు. కార్మికుల సంక్షేమానికి సింగరేణి సంస్థ అభివృద్ధికి నిరంతరం కృషి చేయాలని ఆకాంక్షించారు. సింగరేణి సంస్థలు గత ఐదేళ్లుగా వివిధ పదోన్నతులు నిర్వర్తిస్తూ అందరికీ అందుబాటులో ఉంటూ మంచి అధికారిగా పేరు ప్రఖ్యాతలు సంపాదించారని, ఇదే స్ఫూర్తితో సింగరేణి సంస్థ సీ అండ్ ఎండిగా విశిష్ట సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ నాయకులు మోరే రమేష్, టిఆర్ఎస్ నాయకులు ఎం.ఏ రజాక్, మసూద్, మాదా శ్రీరాములు, 35వ వార్డు కౌన్సిలర్ బండారు రుక్మాందర్ తదితరులు పాల్గొన్నారు.

# ముత్యాలంపాడులో వాలీబాల్ టోర్నమెంట్



ములకలపల్లి, సూర్య(మేజర్ న్యూస్)-మండల పరిధిలోని ముత్యాలంపాడులో మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ను ఎంపీటీసీ, సర్పంచ్లు మడకం విజయ, కుంజా నాగమణిలు సోమవారం ప్రారంభించారు. ఈ మండల స్థాయి టోర్నమెంట్లో క్రీడాకారులు త పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. మొదటి బహుమతిగా రూ.12 వేలు, ద్వితీయ బహుమతిగా రూ.10వేలు, మూడవ బహుమతి రూ.8వేలు నిర్వాహకులు ప్రకటించారు. ఈ సందర్భంగా క్రీడలనుద్దేశించి కాంగ్రెస్ జిల్లా నాయకులు పేటేటి నర్సింహారావు మాట్లాడుతూ ప్రతి ఏడాది సంక్రాంతి పండుగ సందర్భంలో ఈ క్రీడలను నిర్వహించడం జరుగుతుందని, %ళీ%1 క్రీడలతో క్రీడా కారుల్లో మానసిక ఉల్లాసం పెంపొందుతుందన్నారు. పార్టీలతో సంబంధంలేకుండా యువత పాల్గొని టోర్నమెంట్ను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు అడపా నాగేశ్వరరావు, బాల అప్పారావు, కొప్పుల రాంబాబు, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు కోరంపల్లి చెన్నారావు, సీతాయిగూడెం సర్పంచ్ సుధీర్, టోర్నమెంట్ నిర్వాహకులు కుంజా రాజేష్, మడకం శ్రీను, రవి, నర్సింహారావు, రవి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# వికసిత్ భారత్ కు విశేష స్పందన

-బిజెపి జిల్లా అధ్యక్షులు కే వి రంగాకిరణ్







లక్ష్మీదేవిపల్లి ,సూర్య (మేజర్ న్యూస్ )-వికసిత భారత్ సంకల్పయాత్ర కు దేశవ్యాప్తంగా ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుందని బిజెపి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కేవీ రంగా కిరణ్ అన్నారు. ఈరోజు వికసిత్ భారత్ యాత్ర కార్యక్రమం లక్ష్మీదేవి పల్లి మండలంలోని రేగళ్ల పెద్ద తండాలో జరిగింది. ఈ కార్యక్రమంలో డిజిటల్ స్క్రీన్ ల ద్వారా కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి జిల్లా అధ్యక్షులు కే వి రంగా కిరణ్ హాజరై ప్రధాని నరేంద్ర మోడీ ప్రత్యక్ష ప్రసారాన్ని గ్రామ ప్రజలతో కలిసి వీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం గత పది సంవత్సరాలుగా దేశంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించడం కొరకు దేశవ్యాప్తంగా ప్రతి గ్రామంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం సామాన్యునికి భద్రత సంక్షేమమే లక్ష్యంగా అనేక సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టిందని ,ఉజ్వల యోజన పథకం ద్వారా కోట్లాది మంది మహిళలకు ఉచిత గ్యాస్ కనెక్షన్లు మంజూరు చేయడం జరిగిందని, ఆరోగ్య సమస్యలు తలెత్తినప్పుడు ఆయుష్మాన్ భారత్ పథకం ద్వారా ఉచిత వైద్య సదుపాయాన్ని నరేంద్ర మోడీ ప్రభుత్వం కల్పించిందన్నారు పీఎం విశ్వకర్మ యోజన పథకం ద్వారా అనేక దశాబ్దాలుగా చేతివృత్తుల వృత్తి నైపుణ్య పనులు చేసే వారికి ఆర్థికంగా తోడ్పాటు అందించేందుకు సిద్ధమైందన్నారు. ఈకార్యక్రమంలో కెనరా బ్యాంక్ అధికారి శరత్, మాజీ జడ్పీటీసీ రామ్ కోటి, ప్రోగ్రాం కోఆర్డినేటర్ జల్లారపు శ్రీనివాస్,బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడ్లపల్లి శ్రీనివాస్ కుమార్, %ూజ% మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి చింతలచెర్వు శ్రీనివాసరావు, స్టేట్ కౌన్సిల్ మెంబర్ పైడిపాటి రవీందర్, ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లపు సాయిరాం ,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## న్యాయవాది ముకుంద్ రాజ్ మృతికి సంతాపం



కొత్తగూడెం టౌన్ ,సూర్య (మేజర్ న్యూస్ )-కొత్తగూడెం కోర్టుల్లో న్యాయవాదిగా ప్రాక్టీస్ చేస్తున్న తగిరేకర్ ముకుంద్ రాజ్ (63) మృతికి కొత్తగూడెం న్యాయ వ్యవస్థ సంతాపం ప్రకటించింది. సోమవారం తెల్లవారుజామున మృతి చెందిన ముకుంద్ రాజ్ మృతికి 'ఫుల్ కోర్ట్ రెఫరెన్స్' పాటించారు. కొత్తగూడెంలోని వివిధ కోర్టుల్లో పని చేస్తున్న న్యాయమూర్తులు, న్యాయవాదులు అందరూ ఈ రోజు ఉదయం జిల్లా కోర్టు హాలులో సమావేశమై ముకుంద్ రాజ్ కు సంతాపం ప్రకటించారు. ముకుంద్ రాజ్ జీవిత విశేషాలు తెలుపుతూ కొత్తగూడెం రామచంద్ర ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో బి.కాం. ఏలూరు లా కాలేజీలో న్యాయశాస్త్రం అభ్యసించారని, ఆయన సహచరులు ఇరువురు హై కోర్టు న్యాయమూర్తులుగా ఉన్నారని, ఆయన ఎల్.ఐ.సి., ప్రయివేట్ చిట్ ఫండ్ తరపున ప్యానెల్ అడ్వకేట్ గా పనిచేశారని కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షులు రమేష్ కుమార్ మక్కడ్ తెలిపారు. జిల్లా జడ్జి వసంత్ పాటిల్ మాట్లాడుతూ ముకుంద్ రాజ్ అత్యంత సౌమ్యుడని, న్యాయ వ్యవస్థలో ఆయన చేసిన సేవలను కొనియాడారు. ముకుంద్ రాజ్ మృతికి సంతాపంగా రెండు నిముషాలు మౌనం పాటించారు. అనంతరం ఆయన భౌతిక కాయాన్ని సందర్శించి జిల్లా జడ్జి వసంత్ పాటిల్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రమేష్ కుమార్ మక్కడ్ నివాళులు అర్పించారు. ఈ కార్య క్రమంలో న్యాయమూర్తులు షాం జి.భానుమతి, బి.రామారావు, సుచరిత, బార్ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు దుంద్ర రమేష్, రావిలాల రామారావు, సాహు సంతోష్ లాల్, క్రింద కార్యదర్శి పిట్టల రామారావు, గ్రంథాలయ కార్యదర్శి యాస యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

## బి ఎం ఎస్ ఆధ్వర్యంలో బలరాం నాయక్ సీఎండీ అభినందనలు

కొత్తగూడెం సింగరేణి ,సూర్య (మేజర్ న్యూస్ )- కొత్తగూడెం సింగరేణి హెడ్ ఆఫీస్ నందు నూతనంగా నియమితులైన చైర్మన్ , మేనేజింగ్ డైరెక్టర్ బలరాం నాయక్ ని ఎస్ సిఎంకే ఎస్ - బిఎంఎస్ యూనియన్ ఎల్లందు, కొత్తగూడెం , కార్పొరేట్ ఏరియా నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని సీఎన్ఎండి ని అభినందిస్తూ స్వాగతం తెలిపారు . బలరాం నాయక్ దీర్ఘకాలికంగా కొనసాగాలని పేర్కొన్నారు. సింగరేణి సంస్థకు నూతన బొగ్గు గనులతో రాష్ట్ర ఇతర రాష్ట్రాలలో విస్తరించి సంస్థను పటిష్టమైన ఆర్థిక పరిపుష్టిగా ఎదుగుదలకు కృషి చేసే విధంగా భగవంతుడు ఆ శక్తిసామర్థ్యాలు బలరాం కి ప్రసాదించాలని కోరారు.



## జిల్లా ప్రధాన న్యాయమూర్తిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎస్పి రోహిత్ రాజు



కొత్తగూడెం క్రైమ్ ,సూర్య (మేజర్ న్యూస్ )- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గౌరవ ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ ని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ మార్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాన్ని అందచేశారు .-జిల్లా హెూంగార్డు అసోసియేషన్ జిల్లా హెూంగార్డు అసోసియేషన్ తరపున , జిల్లా హెూం గార్డ్ ఆఫీసర్స్ అందరి తరపున సోమవారం జిల్లా ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు . ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ హెూంగార్డుల గురించి పలు విషయాలు గురించి స్వయంగా అడిగి తెలుసుకోవడం జరిగింది. జిల్లా ఆఫీసర్స్ అందరూ విధి నిర్వహణలో ఎటువంటి రిమార్కులు లేకుండా విధులు నిర్వహించాలని, అలాగే ఎవరికి ఎటువంటి ఇబ్బందులు ఉన్నా తనను స్వయంగా వచ్చి కలిసి తమ సమస్యలు చెప్పుకోవాలని ఈ సందర్భంగా తెలిపారు . ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్ పి (ఏ.ఆర్) విజయ బాబు , హెూంగార్డ్ ఆర్ఐ నరసింహారావు , అసోసియేషన్ అధ్యక్షులు సత్యనారాయణ ,అసోసియేషన్ సభ్యులు తదితర హెూంగార్డ్ ఆఫీసర్స్ పాల్గొన్నారు.

## నూతన ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన కూర శ్రీధర్



లక్ష్మీదేవిపల్లి ,సూర్య (మేజర్ న్యూస్ )-భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన బిరుదురాజు రోహిత్ రాజ్ ఐపీఎస్ ను సోమవారం డిస్టిబూటర్స్ అసోసియేషన్ ఖమ్మం జోన్ ప్రెసిడెంట్ లయన్ కూర శ్రీధర్. మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి పుష్పగుచ్చాన్ని ఇవ్వటం జరిగింది.

## సింగరేణి నూతన సి అండ్ ఎండి నీ కలసిన నాయని సైదులు

ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)-సింగరేణి కాలరీస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన బలరాం నాయక్ ను ఏ ఐ కే ఎం ఎస్ (బి ఎం ఎస్ )ఇల్లందు డివిజన్ ఉపాధ్యక్షులు నాయని సైదులు పుల బొకేతో మర్యాదపూర్వకంగా కలిశారు. ఆనంతరం సైదులు మాట్లాడుతూ నూతనంగా బాధ్యతలు చేపట్టిన బలరాం నాయక్ బలరాం నాయక్ నేతృత్వంలో సంస్థ పురోగతి సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సైదులు వెంట కార్యదర్శి లీల కృష్ణ, సెంట్రల్ కమిటీ మెంబర్ ఆరుట్ల మాధవరెడ్డి, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

